RNI Reg-No. APTEL/2005/15854

# నేటి మనదేశమ్

NETIMANADESAM TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Simultaneously published from Visakhapatnam, Vijayawada, Tirupati & Hyderabad

Website : https://netimanadesam.com/

సంపుటి : 21 సంచిక : 52 విశాఖపట్నం సంపాదకులు : కె.ఎస్.రంగశాయి శుక్రవారం 03-04-2026 పేజీలు :8 వెల : రూ.1-00

## అమరావతిలో రైతులతో సీఎం చంద్రబాబు భేటీ

- అన్‌స్టాపబుల్ అమరావతి అంటూ ప్రకటన
- జగన్ మావిగన్ వ్యాఖ్యలపై మండిపాటు
- శిలాఫలకం వద్ద సాష్టాంగ ప్రణామం





**అమరావతి, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై ఉద్ధండరాయునిపాలెంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సతీసమేతంగా వెళ్లిన సీఎం చంద్రబాబుకు అక్కడి రైతులు, మహిళలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఉద్ధండరాయునిపాలెంలో శంకుస్థాపన శిలాఫలకాన్ని సీఎం పరిశీలించారు. అమరావతిలో పవిత్ర నీరు, మట్టి ప్రదేశం వద్ద చంద్రబాబు మోకరిల్లారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అమరావతికి వచ్చింది తాత్కాలిక ఇబ్బందులేనని, ఇక అపజయం లేదని అన్నారు. రైతుల ఐకమత్యమే అమరావతిని గెలిపించింది. ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని తయారు చేస్తాం. తెలుగు జాతి గౌరవం, గుండె అమరావతి. వైకాపాకి ఇంకా జ్ఞానోదయం కలగలేదు. వైకాపా పీడ రాష్ట్రానికి విరగడ కావాల్సి ఉందన్నారు.. మావిగన్ అంటూ జగన్ కొత్త పదం తీసుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటో డిక్షనరీలో చూశాను. నాకెక్కడా దాని అర్థం దొరకలేదు. అమరావతిని చంపాలనుకున్న వైకాపా.. బాగుపడే సమస్యే లేదు.

తరువాయి 2లో..

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

### ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 02 :** అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధప్రదేశ్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## కలెక్టరేట్ విభాగాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 02 :** జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. అభిషిక్త్ కిశోర్ గురువారం ఉదయం కలెక్టరేట్లోని విభాగాలను పరిశీలించారు. ప్రతి సెక్షన్ కు వెళ్లి అక్కడ పరిస్థితులను గమనించారు. అక్కడి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. 24ి7 కంట్రోల్ రూమ్ ను సందర్శించి అక్కడ జరిగే ప్రక్రియను చూశారు. ఎలాంటి అంశాలపై ప్రజల నుంచి ఫోన్లు వస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల నమోదు, రికార్డుల నిర్వహణ, చర్యలపై ఆరా తీశారు. అదే ప్రాంగణంలో ఉన్న ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించిన ఆయన అక్కడ కొన్ని రకాల సూచనలు చేశారు. కార్యాలయ బోర్డు కాస్త పెద్దదిగా పెట్టాలని, అప్పుడే ప్రజలకు సులభంగా కనిపిస్తుందని చెప్పారు. అనంతరం డీఎస్వో కార్యాలయం, దాని వెనుక కొత్తగా నిర్మిస్తున్న హడ్కో భవనాన్ని, కలెక్టరేట్ స్ట్రాంగ్ రూమ్, కలెక్టర్ పేషీని కూడా కలెక్టర్ పరిశీలించారు. సెక్షన్ల పరిశీలన సమ

తరువాయి 2లో..

## ట్రాన్స్‌జెండర్ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 02 :** ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఒక గెజిట్ నోటిఫికేషన్‌లో తెలిపింది. ఈ నెల 25, 26 తేదీల్లో లోక్‌సభ, రాజ్యసభలు ఈ సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలి సిందే. అయితే ఈ బిల్లులో ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల గౌరవానికి ప్రతిబంధకంగా మారే నిబంధనలు ఉన్నాయని, కాబట్టి దీన్ని మరింత పరిశీలన కోసం సెలెక్ట్ కమిటీకి పంపాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. అలాగే ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించిన తరువాత రోజే సమారు 140 మంది న్యాయవాదులు, స్త్రీవాదులు రాష్ట్రపతి ముర్ముకు లేఖ రాసారు. ఈ బిల్లులోని కొన్ని నిబంధనలు 'రాజ్యాంగ ఉల్లం ఘనలు'గా ఉన్నాయని, బిల్లును ఆమో దించిన విధానంలో 'విధానపరమైన లోపాలు' ఉన్నాయని, ఈ బిల్లును ఆమోదించి వద్దని లేఖలో కోరారు. ఇన్ని వివాదాలు ఉన్నా.. బిల్లుపై రాష్ట్రపతి ముర్ము సంతకం చేయడం విశేషం.

## దుస్సాహసానికి పాల్పడితే..

## పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక



**ఢిల్లీ, ఏప్రిల్ 02 :** ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్థాన్‌ను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పరోక్షంగా హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకొని పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుం దన్నారు. కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఉగ్ర చర్యలపై గతంలో దీటుగా బదులిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ దాడి జరిగి ఏడాది పూర్తవుతున్న వేళ రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమ నార్హం. "ప్రస్తుత పరిస్థితుల్లో మన పొరుగు దేశం ఏవైనా కవ్వింపు చర్యలకు పాల్పడవచ్చు. ఒకవేళ అదే జరిగితే.. భారత ప్రతిస్పందన ఊహించని రీతిలో, నిర్ణయాత్మ కంగా ఉంటుంది. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్ర వాద చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది" అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

## చరిత్రలో ప్రజా రాజధానిగా అమరావతి గుర్తుంటుంది

## రామ్మోహన్‌నాయుడు



**ఢిల్లీ, ఏప్రిల్ 02 :** తెలుగు ప్రజలందరికీ ఇవాళ చరిత్రాత్మకమైన రోజు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. చరిత్రలో ప్రజా రాజధానిగా అమరావతి గుర్తుంటుందని చెప్పారు. రాజ్యసభలో అమరావతికి చట్టబద్ధత బిల్లును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ ప్రవేశ పెట్టారు. అనంతరం చర్చకు ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ అనుమతించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. "అమరావతి

తరువాయి 2లో..

## నితీష్ కుమార్ ఏప్రిల్ 10న

## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం..



**పాట్న, ఏప్రిల్ 02 :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ నెల 10న ఆయన రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణం చేసిన తర్వాత ఆయన బీహార్‌కు 12వ తేదీ వచ్చి తన సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు తాజాగా పార్టీ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత బహుశా ఈ నెల 14వ తేదీన

తరువాయి 2లో..

మొదటిపేజీ తరువాయి...

## అమరావతిలో రైతులతో సీఎం చంద్రబాబు భేటీ

వాకౌట్ చేసిన వైకాపాను.. ప్రజలు బ్లాకౌట్ చేయాలి. వైకాపా చేసినంత నీతిమాలిన రాజకీయం ఎప్పుడూ చూడలేదు. అమరావతి, విశాఖ, తిరుపతి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా మాట ఇస్తున్నా. అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. అజరామరం అంటూ ప్రకటించారు. అమరావతికి ఘనమైన చరిత్ర ఉంది. వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలూ బిల్లుకు మద్దతిచ్చాయి. అమరావతితో నాకు చాలా ఎమోషన్ ఉంది. కుట్రలు, విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కొని రాజధాని సంపాదించుకున్నాం. జగన్ మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. రాజధానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. ఇది రాజధాని కాదు.. ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం. కుట్రలు, విధ్వంసకర పరిస్థితుల్లో రాజధాని సంపాదించుకున్నాం. అమరావతికి గెలుపే తెలుసు.. ఓటమి అంటే ఏమిటో తెలియదు. మీ ఐక మత్యంతో రాజధానిని గెలుచుకున్నాం. అమరావతి చరిత్రలో మీ ప్రతాపం, పట్టుదల చూపించారు. చరిత్ర ఉన్నంతవరకు అమరావతి ఉంటుందని చంద్రబాబు అన్నారు.

## చరిత్రలో ప్రజా రాజధానిగా అమరావతి గుర్తుంటుంది రామ్మోహన్‌నాయుడు

రావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టడాన్ని తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మా నాయకుడు నేర్పించారు. ఏపీ రాజధాని గురించి ప్రజలకు స్పష్టత ఇస్తున్నాం. విభజన సమయంలో ఒక రాష్ట్రానికి రాజధాని ఉంది.. మరో రాష్ట్రానికి అలా లేకుండా వదిలేయడంతో సమస్య మొదలైంది. విభజనకు వ్యతిరేకం కాదు కానీ.. జరిగిన విధానం సరిగా లేదు. రాష్ట్ర విభజన దేశంలో తొలిసారి జరగలేదు. వాజ్‌పేయీ హయాంలో 3 రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విభజన జరిగింది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి రూ.16వేల కోట్ల రెవెన్యూ లోటు ఉంది. 5 కోట్ల మంది ఏపీ ప్రజలు సీఎం చంద్రబాబు వైపు ఆశగా ఎదురుచూశారు. తెలుగు ప్రజలకు ఆయన ఎన్నో ఆకాంక్షలు, విజన్ కల్పించారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుని ముందుకెళ్లారు. రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములిచ్చారు. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల నాటకమాడింది. రాజధాని అమరావతి కోసం ఉద్యమించిన రైతులను తీవ్రంగా హింసించారు. గర్భిణులు అని కూడా చూడకుండా లాఠీలతో కొట్టించారు. అమరా వతి మహిళలకు సాష్టాంగ నమస్కారం చేస్తున్నా. 2014లోనే అసెంబ్లీలో అమరావతిపై ఏకగ్రీవ తీర్మానం జరిగింది. చరిత్రలో ఏ రాజధాని చూసినా నదీ తీర ప్రాంతాల్లోనే విల సిల్లాయి. కృష్ణా నది తీరంలో అమరావతి నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐకానిక్, వరల్డ్ క్లాస్ రాజధానిగా అమరావతిని తీర్చి దిద్దాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది" అని రామ్మోహన్‌నాయుడు అన్నారు.

## నితీష్ కుమార్ ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం..

బీహార్ కొత్త సిఎం ప్రమాణం చేయనున్నట్లు తెలుస్తోంది. సిఎం రేసులో ప్రస్తుతం డిప్యూటీ సిఎంగా ఉన్న బిజెపికి చెందిన సామ్రాట్ చౌదరి ఉన్నారు. అలాగే కేంద్ర మంత్రి నిత్యానందరారు పేరు కూడా వినిపిస్తోంది. బీహార్‌లో గత 20 ఏళ్లుగా జెడియునే అధికారంలో ఉంది. జెడియుకి భాగస్వామ్య పార్టీగా ఉన్నప్పటికీ బిజెపి ఎన్నడూ అధికారంలోకి రాలేదు. నితీష్‌కుమార్ రాజ్యసభకు ఎంపికవ్వడంతో ఇప్పుడు నేరుగా బిజెపి అధికారంలోకి రానుంది. బహుశా బిజెపి ప్రభుత్వంలో జెడియుకి మరిన్ని మంత్రి పదవులు వచ్చే అవకాశం ఉంది.

## అమరావతికి చట్టబద్ధత బిల్లు.. రైతుల విజయం : ఎంపీ



**దిల్లీ, ఏప్రిల్ 02 :** అమరావతికి చట్టబద్ధత బిల్లు రాజ్యసభలో ప్రవేశపెట్టడం ఆ ప్రాంత రైతుల విజయమని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి అన్నారు. బిల్లుపై నిర్వహించిన చర్చలో ఆమె మాట్లాడారు. " ఏపీ రాజధానిపై 12 ఏళ్లుగా అస్పష్టత ఉంది. దీంతో పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత సీఎం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీ లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదు. 12 ఏళ్ల తర్వాత కూడా ఆస్తుల పంపకం పూర్తికాలేదు. కేంద్రం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందే. ఇప్పటి వరకు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి" అని రేణుకా చౌదరి కోరారు.

## అజేయమైన శక్తిగా అమరావతి ఆవిర్భావం

### - కుట్రలు, కుతంత్రాలకు ఇక చెక్ పడినట్లే
### - అమరావతి బిల్లుపై పవన్ హర్షం

**అమరావతి, ఏప్రిల్ 02 :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులన్నింటినీ అధిగమించి.. నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతి అజేయమైన శక్తిగా అవతరించిందని చెప్పారు. అమరావతి ఇక అజేయమని, అభివృద్ధి పథంలో దూసుకు పోతుంది. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు'. ఈ చరిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పక్షాలు నిర్వహించే సంబరాల్లో జనసేన నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు, పార్టీ కార్యాలయాల వద్ద దీపాలు వెలిగించి అమరావతి విజయోత్సవాన్ని జరుపుకోవాలి' అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. లోక్‌సభ అనంతరం రాజ్యసభలోనూ బిల్లు నెగ్గడంతో రాజధానిగా అమరావతికి ఇక ఎదురులేదని, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించ దగ్గ శుభపరిణామమని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఆంధప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ అమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుంది. లోక్‌సభలో ఈ బిల్లుకు మద్దతు తెలియజేసిన ఇతర పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు. అమరావతికి చట్టబద్ధత లభించడం జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు గొప్ప గుణపాఠం నేర్పిస్తారు.

## అమరావతి చట్టబద్ధతపై గాజువాకలో సంబరాలు అంబరాన్ని అంటాయి...

### పల్లా నాయకత్వంలో టీడీపీ శ్రేణుల సంబరాలు




**విశాఖపట్నం, ఏప్రిల్ 02(నేటి మనదేశమ్) :** అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించిన సందర్భంగా గాజువాకలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, పటాకులు పేల్చుతూ, నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ, అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు న్యాయం చేసిన చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఇది కేవలం రాజధాని నిర్ణయం మాత్రమే కాకుండా, తెలుగుజాతి ఆత్మగౌరవానికి దక్కిన గౌరవమన్నారు. రైతుల త్యాగాలు, ప్రజల శాంతియుత పోరాటం ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. గత వైసీపీ పాలనలో అమరావతిని నిర్లక్ష్యం చేసి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని పల్లా గారు విమర్శించారు. రాజధాని అంశంపై ప్రజలను అయోమయంలోకి నెట్టి అభివృద్ధిని అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. ఇప్పుడు కేంద్రం స్పష్టంగా అమరావతిని చట్టబద్ధ రాజధానిగా గుర్తించడం ద్వారా అన్ని అనుమానాలకు తెరపడిందన్నారు. ఇకపై అమరావతి అజేయమని, రాష్ట్రానికి స్పష్టమైన గుర్తింపుగా నిలుస్తుందని పల్లా గారు స్పష్టం చేశారు. రాజధాని విషయంలో అపోహలు, తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, అభివృద్ధి వ్యతిరేక శక్తుల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అమరావతి బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా గారికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కృషి, కూటమి ప్రభుత్వ సంకల్పంతోనే ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాజువాకలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకోవడం ప్రజల్లో అమరావతిపై ఉన్న విశ్వాసాన్ని మరోసారి స్పష్టంచేసిందని పల్లా శ్రీనివాసరావు గారు అన్నారు.

## చేతక్ స్క్రీన్ అవార్డ్స్ 2026 ఏప్రిల్ 5న ప్రత్యక్ష ప్రసారం

### ప్రేక్షకులతో నూతన అనుబంధానికి బ్రాండ్ భాగస్వాముల ప్రకటన

**విశాఖపట్నం, ఏప్రిల్ 02(నేటి మనదేశమ్) :** 2026: భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న రాత్రికి రంగం సిద్ధమైంది. చేతక్ స్క్రీన్ అవార్డ్స్ 2026 ఏప్రిల్ 5న ప్రత్యక్ష ప్రసారం కానుంది. ఇది సినిమాలలోని వైభవాన్ని, శ్రేష్ఠతను, మరియు వేడుకలను దేశవ్యాప్తంగా, అలాగే విదేశాల నుండి కూడా ప్రేక్షకులకు నిజ సమయంలో నేరుగా అందిస్తుంది. చరిత్రలోనే మొట్టమొదటిసారిగా, ప్రేక్షకులు ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. పెరుగుతున్న ప్రపంచవ్యాప్త సినీ అభిమానుల ఆన్-డిమాండ్ ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని, ఈ కార్యక్రమం రాత్రి 8 గంటలకు యూట్యూబ్, సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్ మరియు సోనీ ాా×ఎలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత గౌరవనీయమైన మరియు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ వేడుక కోసం దేశం ఎదురుచూస్తున్న తరుణంలో, చేతక్ స్క్రీన్ అవార్డ్స్ 2026 ఈరోజు తన విశిష్టమైన బ్రాండ్ భాగస్వాముల జాబితాను ప్రకటించింది. వీరందరూ వారసత్వం, విశ్వాసం, మరియు తరతరాల ప్రేక్షకులతో సాంస్కృతిక అనుబంధం పట్ల ఒకే విధమైన నిబద్ధతతో ఏకమయ్యారు. దశాబ్దాలుగా, స్క్రీన్ అవార్డులు భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఒక అరుదైన మరియు గౌరవనీయమైన స్థానాన్ని ఆక్రమించాయి---సంపాదకీయ సమగ్రత, కఠినమైన మూల్యాంకనం మరియు సినిమా శ్రేష్ఠత పట్ల అచలమైన గౌరవం దీనికి నిదర్శనం. ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ యొక్క అద్భుతమైన సంపాదకీయ వారసత్వంతో, మరియు స్వతంత్ర, లాభాపేక్షలేని స్క్రీన్ అకాడమీ మార్గదర్శకత్వంలో, నిరంతరం అభివృద్ధి చెందుతున్న వినోద రంగంలో ఈ అవార్డులు విశ్వసనీయతకు ఒక కొలమానంగా కొనసాగుతున్నాయి. తరతరాలుగా నమ్మకానికి పర్యాయపదంగా నిలిచిన బజాజ్ ఆటో స్కూటర్ బ్రాండ్ అయిన చేతక్, ఇప్పుడు నూతన భారతదేశం కోసం ఒక ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంగా పునఃరూపకల్పన చేయబడి, ఈ భాగస్వామ్యాలలో ముందు వరుసలో ఉంది. సినిమా రంగం వలెనే, చేతక్ ప్రయాణం కూడా ప్రేక్షకులు విశ్వసించే విలువలకు కట్టుబడి ఉంటూ, భవిష్యత్తును స్వీకరిస్తూ, రాజీపడకుండా పరిణామం చెందుతూ సాగింది. బజాజ్ ఆటో లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ మాట్లాడుతూ, "స్క్రీన్ అవార్డ్స్‌తో మా అనుబంధం మాకు గర్వకారణం. చేతక్ ఒక యువతరం మరియు సమకాలీన బ్రాండ్‌గా పరిణామం చెందుతున్నందున, యువ ప్రేక్షకులతో అర్థవంతంగా అనుసంధానం అవుతూ, లోతైన సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన వేదికలతో మమేకమవడం మాకు చాలా ముఖ్యం." ఈ కథనంలోకి కొత్త శక్తి మరియు ఆశావాదంతో సాంస్కృతిక సంభాషణలోకి తిరిగి వచ్చిన బ్రాండ్ క్యాంపా కూడా చేరింది. దానికున్న గాఢమైన గుర్తింపు మరియు సమకాలీన ప్రాసంగికతతో, 'క్యాంపా' కొత్త తరం సినిమా ప్రేమికుల ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది---సుపరిచితంగానూ, అదే సమయంలో సరికొత్తగానూ అనిపించే కథలను ఆస్వాదించే ప్రేక్షకుల ఉత్సాహాన్ని ఇది చాటిచెబుతుంది. ఈ సాయంత్రానికి మరింత లోతును జోడిస్తూ, డియాజియో సంస్థ తన ఉనికితో బాధ్యతాయుతమైన వేడుక అనే తత్వాన్ని నొక్కి చెబుతోంది---అంటే, విజయాన్ని, నైపుణ్యాన్ని, మరియు సాధనను ఆలోచనాత్మకంగా, చిత్తశుద్ధితో గౌరవించడం. అది మనం ఎవరో, మనం ఎక్కడి నుండి వచ్చామో మరియు మనం ఎక్కడికి వెళు తున్నామో ప్రతిబింబిస్తుంది. చేతక్ స్క్రీన్ అవార్డ్స్ 2026, కథనం, వారసత్వం మరియు అర్థవంతమైన భాగస్వామ్యాల మేళవింపులో సగర్వంగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా తన ఉనికిని బలోపేతం చేసుకుంటూ, అదానీ ఎయిర్‌పోర్ట్స్ ముంబై, అహ్మదాబాద్, లక్నో, మంగళూరు, జైపూర్, గౌహతి, తిరువనంతపురం మరియు నవీ ముంబై వంటి విమానాశ్రయాలలో అత్యంత ప్రభావవంతమైన డిజిటల్ ాాఎ రూపంలో ఈ అవార్డులలో పాలుపంచుకుంటోంది. అలాగే, ముంబైలోని అగ్రశ్రేణి అవుట్‌డోర్ సైట్‌ల కోసం బ్రైట్ మీడియా భాగస్వామిగా ఉంది. ది అవార్డ్ గ్యాలరీ, చేతక్ స్క్రీన్ అవార్డ్స్‌కు ట్రోఫీ భాగస్వామిగా చేరింది.

## పేదరిక నివారణలో దివిస్ కృషికి పి4 మార్గదర్శిలో ప్రథమ స్థానం అవార్డు..



**భీమునిపట్నం ఏప్రిల్ 02 నేటి మనదేశమ్ :** రాష్ట్రంలో పేదరిక నివారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పథకం క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు ఇవ్వడమే గాక పలు సంస్థలు చేసిన కృషికి జిల్లా స్థాయిలో అవార్డులు అందించారు. స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా ాా4 ఫౌండేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తి చేసుకున్నందున మొదటి సంవత్సర విజయోత్సవ వేడుకను విశాఖపట్నం కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. జిల్లా స్థాయిలో పేదరిక నివారణకు పాటుపడిన సంస్థలను గుర్తించి ప్రశంసా పత్రాలు అందించారు. విశాఖపట్నం జిల్లాలో పేదరిక నివారణకు కృషి చేసిన సంస్థలలో దివిస్ యాజమాన్యం ప్రథమ స్థానంలో చోటు దక్కించుకుంది. ఈ సందర్భంగా దివిస్ యాజమాన్యానికి జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు జిల్లా ఇంచార్జ్ మంత్రి బాల వీరాంజనేయ స్వామి ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికను వైయస్ కోటేశ్వరావు కు అందించారు. ఈ సమావేశంలో దివిస్ సంస్థ ద్వారా లబ్ధి పొందిన కుటుంబాల అభిప్రాయాలు స్వయంగా తెలుసుకొని యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా దివిస్ మేనేజింగ్ డైరెక్టర్ దివి మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు ...దివిస్ జనరల్ మేనేజర్ వైయస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రారంభించిన పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్ పీ-4 ఒక సామాజిక విప్లవమని ఉద్ఘాటించారు. అందులో భాగంగా దివిస్ పాఠశాలలో, కళాశాలలో యూనివర్సిటీ స్థాయిలో విద్యా ర్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడు తున్నామని, అదేవిధంగా వివిధ హాస్పిటల్ లో మౌలిక వసతులు కల్పించ డమే గాక గ్రామస్థాయిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నామని, ప్రత్యేకించి మహిళా సాధికారత కొరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి నిత్యం మహిళ లకు ఆర్థికంగా సహకరించే పలు రకాల శిక్షణ కార్యక్రమాలు అందించడం ద్వారా పలువురు స్వయం ఉపాధి పొందుతున్నా రన్నారు, అంతేకాక పశువుల ఆరోగ్యం మరియు డైరీ డెవలప్మెంట్ లో భాగంగా ఆనందపురం లో పశువైద్య చికిత్స కొరకు నూతన హాస్పిటల్ భవిష్యల [illegible] వారి




ప్రత్యేక అవసరాలు తీరుస్తు ప్రతి సంవత్సరం అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో ఆర్థికంగా సహాయం చేసి చదువులలో ప్రోత్సహిస్తున్నామని, మరియు పాఠశాలలో కళాశాలలో పార్కుల్లో దేవాలయాల్లో సురక్షిత త్రాగునీరు అందించడం ద్వారా లక్షలాది మంది ప్రజానీకానికి దాహం తీరుస్తున్నామన్నారు. సుస్థిరమైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , గ్రామీణ యువతకు పలు క్రీడలలో ప్రోత్సహిస్తూ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నామని , ఈ విధంగా సంస్థ పలు అంశాలలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జిల్లా స్థాయిలో ాా4 మార్గదర్శిలో ప్రథమ స్థానం లో నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పెద్దలు అధికారులు వివిధ సంస్థల ప్రతినిధులు, మార్గదర్శకులు ,దివిస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు కోరుతూ ప్రకటన

టెండరు నం.30265449. తేది: 25.03.2026

పని పేరు: (1) డీజిల్ ఎలక్ట్రిక్ టవర్ కార్ (DETC) మోడల్ / రకం: C1009A1, తయారీ: CG లేదా ఇదేతరహా కొరకు తగిన యాక్సెరీలతో ట్రాక్షన్ ఆల్టర్‌నేటర్ (వారంటీ గడువు: బట్వాడా తేదీ తరువాత 30 నెలలు). (2) BHEL డ్రాయింగ్ నం.04390080001 లేదా ఇదేతరహా ప్రకారం BHEL మోడల్ ట్రాక్షన్ మోటర్ TM4303BY (పినయాన్ మరియు ఎర్త్ రిటర్న్ అసెంబ్లీ)కి RDSO SPEC. No. RDSO/ PE/ SPEC/ D/ EMU/ 0047, REV-1 OF JAN-2017 లేదా లేటెస్ట్ ప్రకారం పినయాన్‌తో ట్రాక్షన్ మోటర్ కంప్లీట్. తయారీ: BHEL లేదా ఇదేతరహా (వారంటీ గడువు: బట్వాడా తేదీ తరువాత 30 నెలలు).

పరిమాణం: (1) = 1 నం. (2) = 02 నం.లు

గమనిక: మెటీరియల్‌ను 60 రోజులలోగా సరఫరా చేయవలెను

టెండరు తెరుచు తేది మరియు సమయం: 24.04.2026న 1500 గం.

తనిఖీ : TPI ద్వారా

పూర్తి వివరాలు లభించే వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్ మేనేజర్ / వాల్తేరు

PR-01/R/26-27



**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నం.: eT-West-WAT-08-2026
తేది: 30.03.2026

పని పేరు: డివిజినల్ ఇంజనీర్/వెస్ట్ వాల్తేరు అధికార పరిధిలో 1) ఆర్‌డిఎస్‌వో ఆమోదిత వెల్డింగ్ పోర్షన్స్ & టెక్నిక్స్‌తో షార్ట్ వెల్డెడ్ ప్యానెల్స్‌లోనికి లేదా ఇతర విధంగా అల్యూమినో థెర్మిక్ ప్రాసెస్ ద్వారా ట్రాఫిక్ కండిషన్లు లేకుండా సెస్/ట్రాక్‌పై 60 కెజి/60 ఇఆర్ 260 గ్రేడ్ రైల్స్ ఫ్యూజన్ వెల్డింగ్ యొక్క వెల్డింగ్ పోర్షన్ల వెల్డింగ్ రవాణా మరియు సరఫరా. 2) అల్యూమినో థెర్మిక్/ఎస్‌కెవి ప్రాసెస్ ద్వారా 60 కెజి 90 యుటిఎస్ రైల్స్ కొరకు వెల్డింగ్ పోర్షన్ల సరఫరా మరియు రవాణా.

ప్రకటన విలువ: రూ.46,49,804.20, బయానా: రూ.93,000/-, పని పూర్తి చేయు కాలం: 6 (ఆరు) నెలలు.

టెండరు ముగింపు తేది మరియు సమయం: 23.04.2026న 1500 గం.కు.

సంస్థ లెటర్ హెడ్‌పై దాఖలు చేయబడినప్పటికీ, సకాలంలో అందినప్పటికీ కూడా సదరు టెండర్లపై తపాలా/కొరియర్/ఫ్యాక్స్ లేదా స్వయంగా ఎటువంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు. అట్టి మాన్యువల్ ఆఫర్లు చెల్లనివిగా పరిగణించబడును మరియు ఎటువంటి పరిశీలన లేకుండా తిరస్కరించబడును. పై ఇ-టెండరు యొక్క ఇ-టెండరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ www. ireps.gov.in లో లభిస్తుంది.

గమనిక: కాగోరు టెండరుదారులు ఈ టెండరు కొరకు జారీ చేయబడినట్టి ఏవేని సవరణలు/మార్పులు గమనించుటకు టెండరు ముగింపు తేదీనకు ముందు 10 (పది) రోజులు వెబ్‌సైట్‌ను తిరిగి దర్శించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (Engg.)/ వాల్తేరు

PR-09/R/26-27


# నేటి మనదేశమ్ సంపాదకీయం

## జగన్...చపలచిత్త రాజకీయాలు !

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు సూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శ నికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయ తనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడుతున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. మచిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్ట్రాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని ఆన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పుకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పుకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబి స్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం.. దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుటు ్టముదుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేథను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

## సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ముందంజ

- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం
- అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- ఒకరోజు ముందుగానే అందరికీ నెలవారీ పెన్షన్లు



**విశాఖపట్నం, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్ :** సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ముందంజలో ఉందని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు మాజీ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు.ఇటీవల అల్లిపురం నెరేళ్ల కోనేరు ప్రాంతంలో రోడ్లపై దయనీయ స్థితిలో ఉన్న వృద్ధురాలు అల్లు సూరమ్మ పరిస్థితి గమనించి, ఆమెకు ఎవరు లేరని తెలుసుకొని, హోప్ మను పెందుర్తిలో గల లయోల ఓల్డ్ ఏజ్ హోమ్ లో డాక్టర్ కందుల నాగరాజు చేర్పించిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమెకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలోనే ఓల్డ్ ఏజ్ హోమ్ లో చేర్పించిన వృద్ధురాలికి కూడా పెన్షన్ అందజేయడం జరిగిందని చెప్పారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని పేర్కొన్నారు.

ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించడమే కాకుండా, వాటిని సక్రమంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సమర్థవంతమైన నాయకత్వం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 32వ వార్డు అభివృద్ధికి ఎంతగానో సహకరి స్తున్నారని కొనియాడారు.ప్రజలకు మంచి చేయడంలో తాను ఎప్పుడూ ముందు ఉంటానని తెలిపారు.ప్రజలతో మమేకమవుతూ అందరికీ పథకాలు సక్రమంగా అమలు జరిగేలా చూస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో 32వ వార్డు సెక్రటరీ సుల్తానా బేగం, టి.జ్యోతి శ్రీ, కుమారి, బి శ్రీదేవి, కే.రమణమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజధాని గా అమరావతి కి పార్లమెంట్, రాజ్యసభలో ఆమోదం పొందటం చరిత్రాత్మకం ఘట్టం



**భీమునిపట్నం ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** రాష్ట్ర రాజధాని గా అమరావతి కి పార్లమెంట్, రాజ్యసభలో ఆమోదం పొందటం చరిత్రాత్మకం ఘట్టమని జీ వి ఎం సి మూడవ వార్డు టిడిపి అధ్యక్షులు గొలగాని నరేంద్ర కుమార్ అన్నారు. అమరావతి కి పూర్తి స్థాయి చట్ట బద్ధత రావటం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, కృషి, పట్టు దలకు నిదర్శనం రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలని వైసిపి కుట్ర పన్నారనీ అమరావతి కి చట్ట బద్దత రావటంతో వైసీపీ నాయకులు జీర్ణంచుకోలేకపోతున్నారు. రాజ ధాని పై జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దటానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ అమరావతి కి చట్ట బద్దత రావటంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పండుగ జరుపుతున్నారు గత వైసీపీ హయాంలో రాష్ట్రానికి రాజధాని లేకుండా రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారనీ ఈ సందర్భంగా గంట కారణ వద్ద మందుగుండు కాల్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు గాడ్ చిన్ని కుమార్ లక్ష్మి కనకల అప్పల నాయుడు కంచర్ల కామేష్ వి సత్యారావు ఎ నరసింగరావు బీజేపీ నాయకులు కంటుభుక్త సునీత రెండు మూడు వార్డ్ ల టిడిపి నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు

## అమరావతికి పట్టిన గ్రహణం వీడింది..



**కొయ్యూరు, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ విభజన చట్టానికి సవరణ చేసే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. ఈ శుభ సందర్భంగా... అమరావతికి మద్దతు పలికిన దేశ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతగా... ఈరోజు సాయంత్రం 7 గంటలకు కొయ్యూరు గ్రామ పంచాయతీ లో "మన రాజధాని అమరావతి"కి దీపహారతులు ఇద్దాం! నినాదం తో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది అమరావతి నిర్మాణంతో 175 నియోజక వర్గాల యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభిస్తాయి; ఇది పొరుగు రాష్ట్రాల రాజధానులకు ధీటుగా అభివృద్ధి చెందుతుంది అని సర్పంచ్ మాకడ బాలరాజు గారు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడిబోయిన చక్రరావు, మేడిబోయిన సత్తిబాబు గారు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని సాకారం చేసిన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారికి, సీఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు. తెలియజేశారు.

## ఇసుక దందాపై అధికారుల తనిఖీలు

**అంబేద్కర్ కోనసీమ, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** జిల్లాలో ఇసుక అక్రమ దందాపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఇసుక అక్రమదారుల విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు గనుల శాఖ అధికారుల బృందాలు తనిఖీలు చేపట్టాయి. కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లో ఇసుక ర్యాంపులపై ఒక్కసారిగా దాడులకు దిగాయి. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం జొన్నాడ, కొత్తపేట మండలం మందపల్లి, రావులపాలెం మండలం గోపాలపురం, ఊబలంక ఇసుక ర్యాంపుల్లో తనిఖీలు చేస్తున్నారు. అలాగే పి.గన్నవరం నియోజకవర్గం ఊడుమూడి ఇసుక ర్యాంపులోనూ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా విచారణ అనంతరం ఇసుక అక్రమాలపై నివేదికను ఏపీ ప్రభుత్వానికి అందజేస్తామని అధికారులు చెబుతున్నారు.

## అర్హులందరికీ ఆర్థిక భరోసా

### పెన్షన్లు పంపిణీ చేసిన రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**అనంతగిరి, ఏప్రిల్ 02 అరుకు నియోజక వర్గం, అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేటమండలం (అల్లూరి సీతారామరాజు జిల్లా) (నేటి మనదేశమ్) :** అరకు నియోజకవర్గంలోని హుకుంపేట మండలం ములియపుట్ పంచాయతీ పరిధిలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (+జజ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిడారి శ్రావణ్ కుమార్, స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రారంభించిన సంక్షేమ విధానాలను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వృద్ధులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, ఒంటరి మహిళలకు రూ.4,000, వితంతువులకు రూ.4,000, సికిల్ సెల్ అనీ మియా బాధితులకు రూ.10,000, ప్యారాలసిస్ వంటి తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి ?15,000 పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి మళ్లీ పుంజుకుందని చెప్పారు. భవిష్యత్తులో ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని, నిరుద్యోగ యువతకు విస్తృతంగా ఉపాధి-ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడగా వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, ఎంపీటీసీ కొమ్మ రమ, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ గ్యానప్రకాశ్, డైరెక్టర్ కొర్ర వాసుదేవ, దారేలా సర్పంచ్ పాండు రంగస్వామి, మాజీ ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు, టీడీపీ నాయకులు శంకరరావు, మురళి, మల్లేష్, అనంతగిరి మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఆనందరావు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోళ్ల

### విద్యార్థులతో మాటామంతి





**కొత్తవలస, ఏప్రిల్ 02 నేటి మనదేశమ్ ప్రతినిధి :** విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందించడమే రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు, ప్రతి వారంలో ఓ పాఠశా లలో ఇకపై ఆక స్మికంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకుని ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. భోజన సదుపాయాలపై విద్యార్థులు ఎటువంటి ఫిర్యాదులు చేసిన కఠిన చర్యలు తప్పవని దానికి అనుగుణంగా విద్యార్థులకు పెట్టె భోజ నంలో నాణ్యతలో రాజీ లేకుండా చూసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పి రత్నాజీ మరియు తెలుగుదేశం సీనియర్ గొప్ప దుర్గా ఉమేష్ మరియు వివిధ వాదాలలో ఉన్న నాయకులతో పాటు విద్యాశాఖ మండల అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**భీమునిపట్నం ఏప్రిల్ 02 నేటి మనదేశమ్ :** స్థానిక కృష్ణా కాలనీ కొండపై ఉన్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భముగా, శ్రీవారి మూల విరాట్టుకు విశేషముగా పంచామృత, ఫల, పుష్ప, చందన, హరిద్ర తదితర విశేష ద్రవ్యములతో అభిషేకము జరిగినది. ఈ కార్యక్రమం ఆలయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుగగా, ఆలయ అర్చకులు అప్పలచార్యులు మరియు అర్చక బృందం వారి పర్య వేక్షణలో అద్భుతంగా జరిగినది. ఈ కార్యక్రమం లో సభ్యులు గొరపల్లి సన్యాసిరావు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, గాడు సన్యాసి నాయుడు, రేలంగి పెదబాబు, కంటుభుక్త ముత్యాలరావు, గాడు యెశ్వంత్ కుమార్, మరియు ఇతర సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# రాతి యుగం నగలు నయా ట్రెండ్



నగల్లో రాళ్లు పొదగడం తెలిసిందే. కానీ, ముందే ఓ పెద్దరాయి తీసుకుని.. దాని ఆధారంగా ఆభరణాన్ని డిజైన్ చేయడం నయా ట్రెండ్. ఇందులో పెండెంట్లు, ఉంగరాలు, దుద్దులు.. ఇలా నగలన్నీ పెద్ద పెద్ద రాళ్లచుట్టే తిరుగుతాయి. 'బిగ్‌స్టోన్ జువెలరీ' అమ్మాయిల మనసులో పెద్ద చోటే సంపాదిస్తున్నాయి.

నయా ఫ్యాషన్ అన్న పదం నగలకు కుదిరినంతగా మరి దేనికీ సరిపోదేమో. ఖరీదైన బంగారు ఆభరణాలైనా, పాకెట్ ఫ్రెండ్లీ ఫ్యాన్సీ నగలైనా.. ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూనే ఉంటాయి. కొత్తకొత్త డిజైన్లతో కొంగొత్త రూపాల్లో దర్శనమిస్తూనే ఉంటాయి.

చూడగానే జిగేల్‌మనిపించే రాళ్ల నగలుకూడా ఇప్పుడు నయా లుక్‌లో కనిపిస్తున్నాయి. నగను డిజైన్ చేశాక రాళ్లు కూర్చడం కాదు, రాయిని ఎంచుకున్నాకే నగను డిజైన్ చేస్తారిక్కడ. బంగారం విషయమే తీసుకుంటేఎ పచ్చ, కెంపు, ట్యాంజనైట్ లాంటి విలువైన రాళ్లను ఉపయోగిస్తున్నారు. వాటి మీద స్వర్ణాన్ని అల్లికలా రూపొందించి, చిన్నచిన్న వజ్రాలు, అమెరికన్ డైమండ్లను పొదుగుతున్నారు. ఈ తరహా ఉంగరాలు రాణీవారి అంగులీకంలా చూడగానే ఆకట్టుకుంటాయి. దాని మీద బంగారు తాపడంతో కళ్లను కట్టిపడేసేలా అలంకరించడం డిజైనర్ల పని. ఇదే తరహాలో కాలేజీ అమ్మాయిల కోసం ఏడీ స్టోన్, రైన్ స్టోన్, కలర్డ్ మార్బుల్, రెజిన్.. ఇలా రకరకాల రాళ్లతో ఫ్యాన్సీ నగలు రూపొందుతున్నాయి. ఈ మాడళ్లలో ఎక్కువగా సన్నటి గొలుసుకు తగిలించుకునేలా రంగురంగుల లాకెట్లు దొరుకుతున్నాయి. వాటికి తగ్గట్టు ఉంగరాలు, జుంకాలు కూడా వస్తున్నాయి.

# రక్తంలో షుగర్ కంట్రోలింగ్‌కు బెండకాయలకు సంబంధముందా?

రక్తంలో చక్కెరలను అదుపులో ఉంచుకునేందుకు కూరగాయల్లో బెండకాయ ఎంతో ముఖ్యమైనది. దీనిలో ఉండే అనేక పోషకాలు రక్తంలో షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయని ఓ అధ్యయనంలో తేలింది



రక్తంలో చక్కెర స్థాయిల్లో సమతుల్యత కోల్పోవడం వల్ల మధుమేహం వస్తుంది. దీనికి ఎలాంటి నివారణ అందుబాటులో లేదు. రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను దీర్ఘకాలం పాటు అదుపులో ఉంచుకోని పక్షంలో కంటి చూపు దెబ్బతినే అవకాశాలు ఉంటాయి. అంతే కాకుండా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. ఎక్కువ కాలం పాటు కొనసాగితే కిడ్నీ లు కూడా చెడిపోయే అవకాశం ఉంటుంది. ప్రతి రోజు ఒకే సమయానికి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. అదేవిధంగా, సరైన ఆహారం తీసుకోవడంపై దృష్టి సారించాలి. కూరగాయల్లో బెండకాయల ను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చునని వైద్య నిపుణులు చెప్తున్నారు.

బెండకాయలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు సరైన ఎంపిక. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉడి శరీరం లోని హానికరమైన ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయ పడుతుంది. ఇది ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. తద్వారా గర్భధారణ సమయంలో మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సరైన ఎంపిక.

ఒక అధ్యయనం ప్రకారం, ఇన్సులిన్ స్రావించడాన్ని పెంచడంతోపాటు కార్బోహైడ్రేట్ శోషణను మందగించడం ద్వారా యాంటీ-డయాబెటిక్ చర్యను ప్రదర్శిస్తుంది. వీటిలో ఉండే కరగని డైటరీ ఫైబర్ పేగుల నుంచి చక్కెరను గ్రహించే రేటును తగ్గిస్తుంది. ఆకలిని పరిమితం చేస్తుంది. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉండి మధుమేహులకు ఎంతో మేలు చేస్తుంది. పేగుల ద్వారా చక్కెరను గ్రహించడాన్ని నియంత్రిస్తుంది.

తద్వారా మధు మేహాన్ని అదుపు చేస్తుంది. ఇది శరీర బరువును నిర్వహించడానికి, గ్లూకోస్ టాలరెన్స్‌ని మెరుగుపరచడానికి, హెచ్‌బీఏ1సీ స్థాయిలను తగ్గించడానికి, లిపిడ్ ప్రొఫైల్‌ను సాధారణీ కరించడానికి కూడా సహాయపడుతుంది.

బెండకాయలను ముక్కలుగా చేసి నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడం వల్ల షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయని మన పెద్దలు చెప్పేవారు.

ఇప్పుడు సైన్స్ కూడా ఇదే విషయాన్ని మనకు సూచిస్తుండటం విశేషం.

# ఆలూ బ్రెడ్ బజ్జీ



ఆలూ బ్రెడ్ బజ్జీ ఆలుగడ్డను ఉడికించి పొట్టుతీసి మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ నూనె వేసి.. వేడయ్యాక జీలకర్ర, సన్నగా తరిగిన వెల్లుల్లి, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి, కరివేపాకు వేయాలి. బాగా వేగాక ఆలుగడ్డ ముద్ద, కారం, పసుపు, చాట్‌మసాలా, ధనియాల పొడి, మిరియాల పొడి, ఆమ్‌చూర్, ఉప్పు వేసి కలగలిపి.. తక్కువ మంటపై కలుపుతూ అయిదు నిమిషాలు వేయించాలి

**కావలసిన పదార్థాలు :** బ్రెడ్ ముక్కలు: నాలుగు, శనగ పిండి: ఒక కప్పు, ఆలుగడ్డలు: రెండు (పెద్దవి), ఉల్లిగడ్డ: ఒకటి, వెల్లుల్లి రెబ్బలు: నాలుగు, పచ్చిమిర్చి: రెండు, కరివేపాకు: ఒక రెబ్బ, కొత్తిమీర తురుము: కొద్దిగా, వాము: అర టీస్పూన్, వంటసోడా: చిటికెడు, ఉప్పు: తగినంత, పసుపు: పావు టీస్పూన్, జీలకర్ర, ఆమ్‌చూర్, మిరియాల పొడి, కారం, చాట్ మసాలా, ధనియాల పొడి: అర టీస్పూన్ చొప్పున, నూనె: వేయించడానికి సరిపడా, టమాట సాస్, గ్రీన్ చట్నీ: రెండు టేబుల్ స్పూన్ల చొప్పున.

**తయారీ విధానం :** ఆలుగడ్డను ఉడికించి పొట్టుతీసి మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ నూనె వేసి.. వేడయ్యాక జీలకర్ర, సన్నగా తరిగిన వెల్లుల్లి, ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి, కరివేపాకు వేయాలి. బాగా వేగాక ఆలుగడ్డ ముద్ద, కారం, పసుపు, చాట్‌మసాలా, ధనియాల పొడి, మిరియాల పొడి, ఆమ్‌చూర్, ఉప్పు వేసి కలగలిపి.. తక్కువ మంటపై కలుపుతూ అయిదు నిమిషాలు వేయించాలి. చివరగా కొత్తిమీర తురుము వేసి దించేయాలి. ఒక గిన్నెలో శనగపిండి, వాము, ఉప్పు, వంటసోడా వేసి తగినన్ని నీళ్లు పోసి జారుగా కలపాలి.బ్రెడ్ ముక్కల అంచులు తీసేయ్యాలి. ఒక్కో బ్రెడ్ ముక్క తీసుకుని ఒకవైపు గ్రీన్ చట్నీ, టమాట సాస్ రాసి పైనుంచి ఆలుగడ్డ మిశ్రమం పెట్టి ఒకదానిపై ఒకటి జోడించి నాలుగు ముక్కలుగా కత్తిరించాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చెయ్యాలి.

ఆలుగడ్డ మిశ్రమం కూరిన బ్రెడ్ ముక్కల్ని శనగపిండి మిశ్రమంలో ముంచి.. కాగిన నూనెలో రెండువైపులా కాల్చుకుంటే వేడివేడి ఆలూ బ్రెడ్ బజ్జీ సిద్ధం.

# బాదం హల్వా



**కావలసినవి : బాదం - కప్పు, నెయ్యి - 3/4 కప్పు, బొంబాయి రవ్వ - రెండు స్పూన్లు, మామూలు పాలు - 2 కప్పులు, పచ్చిపాలు - 2 స్పూన్స్, కుంకుమపువ్వు - రెండు చిటికెళ్లు, బాదం పలుకులు - రెండు స్పూన్లు.**

**తయారీ :** మరిగేనీళ్లలో 10 నిమిషాలు బాదంపప్పు ఉడికించాలి. వీటిని చల్లటినీటిలోకి మార్చుకుని, ఐదు నిమిషాల తర్వాత గింజను వేళ్లతో నెమ్మదిగా నొక్కితే, పుచక్‌మంటూ పొట్టు మొత్తం పోతుంది. ఇలా పొట్టు తీసిన బాదం గింజలను మిక్సీలో వేసి, కప్పు పాలు పోసి, మెత్తగా మిక్సీపట్టాలి. ఇప్పుడు స్టవ్‌పై మందపాటి గిన్నె పెట్టి దానిలో పావుకప్పు నెయ్యి వేసి, బొంబాయిరవ్వ వేసి వేయించి, తర్వాత బాదం పేస్ట్ వేసి, పచ్చివాసన పోయే వరకూ కలుపుతూ ఉండాలి. తర్వాత కప్పు పాలు పోసి బాగా కలుపుతూ ఉడికించాలి. ఇప్పుడు కుంకుమపువ్వు కలిపిన పచ్చిపాలు పోసి, మళ్లీ కలుపుకోవాలి. నెయ్యిని రెండేసి స్పూన్లు ప్రతి ఐదు నిమిషాలకు వేస్తూ బాగా కలపండి. నెయ్యి పైకి తేలాక, చివరిలో బాదం పలుకులతో గార్నిష్ చేయండి. స్వీట్ కొందరికి వెగటుగా అనిపిస్తుంది. కావాలంటే దీనిలో కొద్దిగా ఉప్పు వేసుకోవచ్చు. తప్పనిసరి కాదు.

# చిన్నారులకు తియ్యతియ్యగా..




వేసవి మొదలైంది. ఎండ వేడికి పిల్లలు త్వరగా అలసిపోతుంటారు. తియ్యతియ్యగా పోషకమయమైన పానీయాలు, స్మూతీలను అందించడం మంచిదంటున్నారు ఆహారనిపుణులు.పాలను మాత్రమే ఇస్తుంటే పిల్లలు బోర్ ఫీలవుతుంటారు. తీసుకోవడానికి ఇష్టపడరు. అటువంటప్పుడు పండ్లరసానికి కాస్తంత గట్టి పెరుగు కలపాలి. వీలైతే నాలుగైదు చెంచాల ఓట్‌మీల్‌ను కూడా జత చేసి...పైన ఆకర్షణీయంగా గుప్పెడు దానిమ్మ గింజలను చల్లి స్మూతీగా ఇచ్చి చూడండి. పోషకవిలువలతోపాటు కొత్తగా, మరింత రుచిగా అనిపిస్తుంది. లొట్టలేసుకుంటూ పిల్లలు మొత్తం ఆరగించేస్తారు.ఆటలాడి అలసిపోయి వచ్చిన చిన్నారులకు వ్యాధినిరోధక శక్తిని పెంచే విటమిన్ సి ఉండే నారింజ రసంతో వేసవి పానీయం చేసి ఇవ్వొచ్చు. ఇది నిమిషాల్లో తయారవుతుంది కూడా. తక్షణ శక్తినీ ఇస్తుంది. నారింజ రసానికి చిటికెడు చక్కెర కలిపి నాలుగు పుదీనా ఆకులు వేయాలి. సర్వ్ చేసేముందు అర్ధచంద్రాకారంలో పలుచగా కట్ చేసిన నారింజ కాయ ముక్కలను పానీయంలో మునిగేలా వేసి స్ట్రాతో ఇవ్వండి. ఈ చల్లని పానీయంతో పిల్లలకు తక్షణ శక్తి అందుతుంది.

# ఈ ఆకులో ఇన్నున్నాయా..!



బిర్యానీ.. పేరు చెబితే చాలు మన ముఖం వెలిగిపోతుంది. నోట్లో నీళ్లూరతాయి. నవాబుల హైదరాబాదీ బిర్యానీ దగ్గర్నుంచి.. కుండ బిర్యానీ వరకూ ఏదైనా సరే.. ఎప్పుడెప్పుడు తిందామా అన్నంత ఊరిస్తుంది. ఆ ఘుమఘుమలకు అసలైన కారణం బిర్యానీ ఆకు. ఇది పేరుకు బిర్యానీ ఆకే అయినా.. కిచిడీ, ఫ్రైడ్ రైస్, మసాలా కూరల్లోనూ వేసి.. వాటి రుచి మరింత పెరిగేలా చేస్తాం. ఇది సువాసనలు గుప్పించడమే కాదండోయ్.. ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలూ ఉన్నాయి. మొట్టమొదట ఆ సువాసన.. నోట్లో ద్రవాలు ఊరించి, తినాలనిపించేలా చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఆకలిని పెంచుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శ్వాసకోశ సమస్యలను, ఫంగల్ ఇన్ఫెక్షన్లను, క్యాన్సర్లను నివారిస్తుంది. సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. జుట్టు పెరిగేందుకు తోడ్పడుతుంది. గుండె, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నొప్పి, వాపు, మంటలు తగ్గుతాయి. బిర్యానీ ఆకులో ఎన్ని సుగుణాలో కదూ!


# కోడి పెట్టని గుడ్డు



మనలో కొందరు పూర్తి శాకాహారులుంటారు. చేపలు, మాంసాలే కాదు పశువుల నుంచి వచ్చిన పాలు, గుడ్లు కూడా తీసుకోరు. అలాంటి వారి కోసం వేగన్ చికెన్, మటన్‌లు వచ్చాయి. ఇప్పుడు కొత్తగా 'వేగన్ ఎగ్' కూడా వచ్చేసింది.

పప్పులు, పనీర్, సుగంధ ద్రవ్యాలతో తయారయ్యే ఈ రకమైన గుడ్లు అచ్చం కోడిగుడ్లలానే ఉంటాయి. అసలైన గుడ్లను, వీటిని కలిపి ఉంచితే తేడా బొత్తిగా కనిపెట్టలేం. ఇంతకీ ఈ కృత్రిమ గుడ్డును ఎలా చేస్తారంటే.. శనగపప్పును గ్రైండ్ చేసి పెరీపెరీ మసాలా, మ్యాగీ మసాలా, కొద్దిగా నూనె, కొన్ని నీళ్లు, కాస్త పసుపు కలిపిన మిశ్రమంతో గుడ్డు లోపల ఉండే పచ్చ సొనను చేస్తారు. మళ్లై కోవాలో మొక్కజొన్న పిండి, రాక్ సాల్ట్ వేసి బాగా కలిపి.. తెల్ల భాగం చేసి, మధ్యలో శనగపప్పుతో చేసిన మిశ్రమాన్ని ఉంచి.. గుడ్డు ఆకృతి ఇస్తారు. ఈ కృత్రిమ గుడ్డును ఉడకబెట్టడానికి రాక్‌సాల్ట్ నీళ్లే ఉపయోగించాలి. ఇది సరిగ్గా ఐదు నిమిషాల్లో ఉడికిపోతుంది. రుచికీ, పోషకాలకూ కూడా సాధారణ గుడ్డుతో సమానమే అంటున్నారు. బాగుంది కదూ! నవంబరు 1 'ప్రపంచ వేగాన్ దినోత్సవం'. ఈ సందర్భంగా అచ్చమైన శాకాహారం తినాలనుకుంటే.. కోడితో సంబంధం లేని ఈ గుడ్డు చేసి చూడండి!

# షెజ్వాన్ ఫ్రైడ్ రైస్ మరింత రుచిగా..



మా అబ్బాయికి షెజ్వాన్ ఫ్రైడ్ రైస్ అంటే చాలా ఇష్టం. దీన్ని హోటల్ పద్ధతిలో రుచిగా చేయడం ఎలా?

షెజ్వాన్ ఫ్రైడ్ రైస్‌కి బాస్మతి బియ్యం బాగుంటాయి. సమయానికి బాస్మతి లేకుంటే.. సోనా మసూరి లేదా చిట్టి ముత్యాలు (జాస్మిన్ రైస్) లాంటి నాణ్యమైన బియ్యం వాడండి.

ఎసరు మరుగుతున్నప్పుడు నానబెట్టిన బియ్యం, కొంచెం ఉప్పు వేసి, 80% ఉడికించి, నీరు వార్చేస్తే మెత్తపడదు. ఆ అన్నాన్ని నూనె రాసిన పళ్లెంలో లేదా జల్లెడలో వేసి ఆరబెడితే పొడిపొడిగా ఉంటుంది. అన్నంలో కలిపే షెజ్వాన్ సాస్ రుచి.. మీరు తీసుకున్న మిరపకాయల నాణ్యత మీద ఆధారపడి ఉంటుంది. కనుక సాస్ ఇంట్లో తయారుచేస్తున్నట్లయితే.. దానికి అవసరమైనవన్నీ మేలైనవి ఉపయోగించండి. మార్కెట్లో దొరికేవి.. ఆయా బ్రాండ్స్‌ను బట్టి రుచిలో తేడాలుంటాయి. మీకు నచ్చిన బ్రాండ్ గుర్తుంచుకుని.. ఎప్పుడూ అదే వాడండి. చైనీస్ వంటకాలు ఏవైనా సరే.. హై ఫ్లేం మీద.. మధ్యమధ్యలో ఎగరేస్తూ చేసుకుంటేనే మంచి ఘుమాయింపుతో.. చాలా రుచిగా ఉంటాయి.

షెజ్వాన్ రైస్‌లో అనాస పువ్వు పొడి తప్పకుండా వేయాలి. దీని వల్ల మంచి సువాసన, గొప్ప రుచి వస్తాయి. కూరగాయలను కూడా హై ఫ్లేమ్ మీదే వేయించాలి.


70% వేగితే చాలు. అంతకంటే ఉడికితే రుచి తగ్గిపోతుంది. దించే ముందు చిటికెడు పంచదార వేస్తే అదనపు రుచి వస్తుంది.

# నూనె మరకలు మాయమిక!



వంట చేయడం కంటే పొయ్యి గట్టు, వంటింటి గోడలను శుభ్రం చేసుకోవడం చాలా కష్టం. జిడ్డు పేరుకుపోయి ఒక పట్టాన వదలవు. ఈ బాధ నుంచి బయటపడేస్తుంది వాటర్, ఆయిల్ ప్రూఫ్ వాల్ పేపర్. చమురు పట్టే ప్రాంతాల్లో ఈ షీట్‌ను అంటిస్తే సరి.. గోడలూ, గట్టూ ఎంచక్కా నీట్‌గా ఉంటాయి. భోజనాల బల్ల మీద కూడా అతికించవచ్చు. నీటిని పీల్చుకోదు, దుమ్ము, తేమల బాధ ఉండదు. ఈ షీట్‌ను అంటించడం, తుడవటం, తీసేయడం- అన్నీ తేలికే. ఇది పల్చగా ఉంటుంది కనుక అతుకు పెట్టినట్లు కూడా ఉండదు.

# ఇంట్లోనే పనీర్ చేసుకుందాం..



మనలో చాలామందికి పనీర్‌ను కొనుక్కోవడం అలవాటు. నిజానికి పనీర్‌ను ఇంట్లోనే తేలిగ్గా చేయొచ్చు. ఎలాగంటే.. రెండు లీటర్ల పాలను మధ్యమధ్యలో కలియ తిప్పుతూ మరిగించాలి. పాలు చిక్కబడ్డాక రెండు చెంచాల నిమ్మరసం వేయాలి. నిమిషంలో పాలు విరిగిపోతాయి. అందులో కాస్త ఉప్పు వేసి.. వడకట్టాలి. నీళ్లన్నీ పోగా.. పెరుగులా మిగిలిన పదార్థాన్ని వస్త్రంలో వేసి చతురస్రాకారం వచ్చేలా సర్ది.. దాని మీద బరువైన వస్తువును ఉంచితే కొద్దిసేపటికి గట్టిపడుతుంది. దాన్ని ముక్కలుగా కట్ చేసి.. ఫ్రిజ్‌లో భద్రపరిస్తే సరిపోతుంది. ఇంట్లో తయారైన ఈ పనీర్‌లో రసాయనాలు ఉండవు కనుక ఎంతో ఆరోగ్యకరం. డబ్బు కూడా ఆదా చేసినట్లవుతుంది. ఈ పనీర్ ఎక్కువ రోజులు నిలవుండాలంటే..జిప్‌లాక్ కవర్‌లో లేదా గాలి చొరబడని డబ్బాలో ఉంచి, ఫ్రీజర్‌లో పెట్టాలి.

# ఇంట్లోనే పాప్‌కార్న్!



సినిమాకి వెళ్లామంటే ఇంటర్వెల్లో పాప్‌కార్న్ ఉండాల్సిందే! లేదంటే.. ఏదో వెలితిగా, చప్పగా ఉంటుంది. ఈ పేలాలు థియేటరుకే పరిమితం కాదు. ఇంట్లోనూ ఇష్టంగా తినేస్తాం. అంత ఇష్టమైన పాప్‌కార్న్ బయట కొనుక్కుంటే.. ప్యాకెట్ తెరిచాక వెంటనే తినేయాలి. లేదంటే క్రిస్పీనెస్ ఉండదు, సాగినట్లవుతాయి. అంతకంటే ముఖ్యంగా.. అవి నిలవుండేందుకు రసాయనాలు ఉపయోగిస్తారు. అలాంటి ఇబ్బందులు లేకుండా ఇంట్లోనే చేసుకుంటే బాగుంటుంది కదూ! ఎలాగంటారా.. ఎండు మొక్కజొన్న గింజలు కొన్నిటిని ఒక పాత్రలోకి తీసుకుని.. అందులో ఆలివ్ నూనె లేదా వెన్న, కొంచెం ఉప్పు వేసి కలియ తిప్పాలి. వీటిని అవెన్‌కు అనుకూలమైన పేపర్ బ్యాగ్‌లో వేసి, చివర్లో మూసేయాలి. ఇప్పుడు అవెన్‌లో పెట్టి, నిమిషం పాటు ఉంచితే సరి.. ఘుమఘుమలాడే వేడివేడి పాప్‌కార్న్ సిద్ధం. ఇక తిని ఆనందించడమే తరువాయి.

# కలెక్టర్‌గా హరేంధిర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ



**కాకినాడ, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** కాకినాడ ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారం, సమిష్టి భాగస్వామ్యంతో కాకినాడ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్‌గా ఆయన తన కార్యాలయ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆయన విశాఖ నుంచి అన్నవరం చేరుకుని సత్యన్నా రాయణ స్వామిని దర్శించుకున్నారు. అనం తరం కాకినాడ జిల్లా కలెక్టరు కార్యాలయానికి చేరుకున్నారు. ఆయనకు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డిఆర్ఒ డి.తిప్పే నాయక్, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. అనం తరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఘన చరిత్ర, ఎన్నో విశిష్టతలు కలిగిన కాకినాడ జిల్లాలో పని చేయడం తనకు లభించిన అపూర్వ అవకాశమని పేర్కొన్నారు. ఈ అవ కాశం కల్పించినందుకు సిఎంకు ధన్య వాదాలు తెలిపారు. విశాఖపట్నంలో కలెక్టర్‌గా, జివిఎంసి కమిషనర్‌గా పని చేసిన అనుభవంతో కాకినాడ జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమగ్రాభి వృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలాలు అందరికీ అందించేందుకు, అధికారుల సమన్వయం, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను ముందుకు నడిపిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒలు ఎస్ మల్లిబాబు, ఎన్ శ్రీధర్, సిపిఒ పి.త్రినాథ్, డ్వామా పీడీ పి వెంకట లక్ష్మి, సమాచారశాఖ డిడి పి.తిమ్మప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరాటంకంగా
# ఎన్‌టీఆర్ వైద్య సేవలు

- జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.అప్పారావు
- సమ్మెలో పాల్గొంటున్నది నాలుగు ఆస్పత్రులే...
- మిగిలిన 61 ఆస్పత్రుల్లో యథావిధిగా వైద్యం

**విశాఖపట్నం, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** జిల్లాలోని 'ఎన్‌టీఆర్ వైద్య సేవ' నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందుతున్నాయని కో-ఆర్డినేటర్ డాక్టర్ కొయ్యాన అప్పారావు తెలిపారు. ఆస్పత్రులు సమ్మెకు దిగుతున్నట్టు ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో అందుతున్న సేవల వివరాలను ఆయన బుధవారం విలేకరులకు వెల్లడించారు. జిల్లాలో 65 ఆస్పత్రులు ఎన్‌టీఆర్ వైద్య సేవ నెట్‌వర్క్ పరిధిలో ఉండగా, వాటిలో నాలుగు (కిమ్స్ ఐకాన్, వీజే, కేర్ (రామ్‌నగర్) ఇండస్ ఆస్పత్రులు) మాత్రమే సమ్మెలో భాగస్వామ్యమైనట్టు వెల్లడించారు. మిగిలిన 61 ఆస్పత్రులు సమ్మెలో పాల్గొనడం లేదని, యథావిధిగా సేవలు అందిస్తున్నాయని తెలిపారు. సమ్మెలో పాల్గొంటున్న నాలుగు ఆస్పత్రులు కూడా అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో రోగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైద్య సేవలు అందడంలో ఇబ్బందులు ఎదురైతే ఆస్పత్రుల్లో ఉన్న ఆరోగ్య మిత్ర వద్దకు వెళ్లి సమాచారాన్ని అందించాలని, వారు వెంటనే తమ దృష్టికి తీసుకువస్తారన్నారు. వైద్య సేవలు అందిం చేందుకు నిరాకరించే ఆస్పత్రులపై చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే 9281068145 నంబర్‌కు సంప్రతించాలని సూచించారు.

## ఒంటిమిట్ట ఆలయం సమీపంలో
# అగ్నిప్రమాదం.. స్పందించిన సిబ్బంది



**కడప, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** ఒంటిమిట్టలో కొలువుదీరిన శ్రీరామచంద్ర స్వామి ఆలయం వద్ద జనరేటర్ వ్యాన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి.. మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఆలయం చుట్టూ దట్టమైన పొగ అలముకుంది. ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవ కార్యక్రమం జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ఈ కార్యక్రమానికి హాజరై.. స్వామి వారికి పట్టువస్త్రాలతో పాటు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఈ వేడుకను వీక్షించేందుకు పెద్దఎత్తున భక్తులు ఒంటిమిట్టకు తరలి వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు టీటీడీ పటిష్ఠ చర్యలు చేపట్టింది. సీఎం చంద్రబాబు దంప తులు ఒంటిమిట్ట పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు అధికారులు.

# వైసీపీ నాయకులు వాస్తవాలు మాట్లాడాలి



**విజయనగరం, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** ఇటీవల జరిగిన డీఆర్‌సీ సమావేశం గురించి వైసీపీ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున కోరారు. బుధవారం విజయ నగరం లోని టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ డీఆర్‌సీ సమా వేశంలో లోతైన చర్చ జరి గిందని, టీడీపీ, వైసీపీ నాయకులు తమ అభిప్రాయా లను వివిధ సమస్యలపై వెల్లడించారన్నారు. ఈ సమా వేశాలు గత ప్రభుత్వ హయాంలో మొక్కుబడిగా సాగేవని, ఈ అలవాటుతోనే వైసీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతు న్నారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకుడు ముద్దాడ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా బ్లాక్ డే




**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు నిరసనగా బుధవారం బ్లాక్ డేను నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక బాలాజీదాస్ చౌక్ సెంటర్‌లో అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు కొనసాగించాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నినదించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, ఐఎఫ్‌టియు నాయకులు జోజి మాట్లాడారు. లేబర్ కోడ్‌ల రద్దు కోసం 36 కోట్ల మంది కార్మికులు ఫిబ్రవరి 12న సమ్మె చేశారన్నారు. అయినప్పటికీ ఏప్రిల్ 1నుంచి వీటిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలుకు దిగిందన్నారు. ఈ నిర్ణయానికి నిరసనగా బ్లాక్ డేగా నిర్వహించాలని బారత అఖిలపక్ష కార్మిక సంఘాలు నిర్ణయం తీసుకున్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, కార్మిక వర్గానికి నష్టం కలిగించే విధానాలను అనుసరిస్తుందన్నారు. అందులో భాగంగానే లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిం దన్నారు. కార్మిక సంఘాలతో సంప్రదింపులు చేయాలనే ప్రజాస్వామిక పద్ధతులు పాటించకుండా, కోట్లాది మంది కార్మికుల నిరసన గళాన్ని పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు పూనుకోవడం అప్రజాస్వా మికమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా దోపిడీని కొనసాగిస్తుందన్నారు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిస్ మెంట్ చట్టాన్ని సవరించి 24 గంటలూ వ్యాపారం చేసుకు నేందుకు జిఒ ఇచ్చిందన్నారు. 8 గంటల పనిని 12 గంటలక పెంచిందన్నారు. వేతనాలు పెంచకుండా, సామాజిక, ఉద్యోగ భద్రత లేకుండా చేసిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో పోరాడటం తప్ప మరో మార్గం లేదని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు, జిల్లా నాయకులు ఎస్ఎస్.మూర్తి, రామచంద్రరావు, కె.రామకృష్ణ, పూర్ణిమారాజు, ఎఐటియుసి నాయకులు కొండలరావు, సప్పా రమణ, నల్లా రామారావు, ఐఎఫ్‌టియు నాయకులు ఎవి.రమణ, జోజి ఎస్ఎఫ్ఐ నాయకులు భాస్కర్, రాజా, ఎఐవైఎఫ్ నాయకులు త్రిమూర్తులు, లావణ్య, డివైఎఫ్ఐ నాయకులు రాంబాబు పాల్గొన్నారు. అలాగే ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్ మాట్లాడుతూ ఎల్ఐసిలో ఎంతో కాలంగా ఖాళీగా ఉన్న క్లాస్ 3, 4 తరగతుల ఉద్యో గాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. 1995 పింఛను పథకం అమలు చేయాలన్నారు. తమ ట్రేడ్ యూనియన్‌కి వెంటనే గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యదేవా, పిఎస్ఎన్.రాజు, జి.శ్రీనివాస్, ఇమ్రాన్, విశ్వనాథ్, బి.శ్రీనివాస్ శిరీష్‌కుమార్, రమేష్‌బాబు, డి.శ్రీని వాస్, పి.శ్రీనివాస్, శ్రీదేవి, శిరీష, విజయదుర్గా, శ్రీలత, పివి.రమణ, సుజాత, పాల్గొన్నారు.

**కొవ్వూరు :** లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కొవ్వూరులో సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డేను నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం వద్ద, బస్టాండ్ సెంటర్లో, కోరమాండల్ రైల్వే స్లీపర్ కంపెనీ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ కార్మికులు పెద్ద ఎత్తున నినదించారు. ఈ సంద ర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు కోనేటి మల్లేశ్వరరావు, లంకాడ గణపతి, చొక్కాకుల సత్తిబాబు, సుబ్బారావు పాల్గొన్నారు.

# శ్రీశైలం డ్యాం భద్రతను నిపుణుల బృందం పరిశీలన



**శ్రీశైలం, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** శ్రీశైలం డ్యాం భద్రతను సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డిఎస్‌ఎ) బృందం బుధవారం పరిశీలించింది. ఎన్‌డిఎస్‌ఎ సభ్యులు డికె శర్మ, డ్యామ్ ఎక్స్‌పర్ట్ చైర్‌పర్సన్ గుల్షన్ రాజ్, హైడ్రో మెకానికల్ ఎక్స్‌పర్ట్ సభ్యులు టికె.శివరాజన్, డ్యామ్ ఎక్స్‌పర్ట్ సభ్యులు జెఎం.గౌతమ్, జువాలజీ ఎక్స్‌పర్ట్ సభ్యులు డ్యామ్ వద్దకు వచ్చారు. ముందుగా వ్యూ పాయింటు వద్ద డ్యామ్ జలవనరుల శాఖ అధికారుల తో క్షేత్ర స్థాయిలో సమావేశాన్ని నిర్వహించారు. డ్యామ్ చీఫ్ ఇంజనీర్ కబీర్ బాష పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డ్యామ్ ప్రస్తుత స్థితిగతు లను బృందం సభ్యులకు వివరించారు. సమా వేశం అనంతరం డ్యామ్‌లోని నీటి నిల్వలు, డ్యామ్ పటిష్టత, రేడియల్ క్రస్ట్ గేట్లు, గ్యాలరీ, ప్లంజ్ పూల్ ప్రాంతాలను బృందం సభ్యులు పరిశీలించారు. పలు అంశాలపై అధ్యయనం చేసిన తర్వాత పూర్తి వివరాలను గురువారం వెల్లడించనున్నామని వారు తెలిపారు.

# స్వర్ణ రథం ఎత్తు పెంచుతాం

- పుష్కరిణిని ముందుకు జరపడానికి త్వరలో తీర్మానం
- దళిత సత్రానికి రూ.50 లక్షలు, మరగదాంబిక కల్యాణ మండపంలో రెండు బ్లాకుల కేటాయింపు
- కాణిపాక ఆలయ బోర్డు సమావేశంలో తీర్మానాలు



**ఐరాల (కాణిపాకం) ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి స్వర్ణ రథాన్ని ఎత్తు పెంచడానికి ఆలయ బోర్డు తీర్మానించింది, మంగళవారం ఆలయ సమావేశ మందిరంలో ధర్మకర్తల మండలి చైర్మన్ మణినాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో పెంచలకిషోర్ మాట్లాడుతూ.. సమావేశంలో 16 అంశాలపై చర్చించినట్లు తెలిపారు. స్వర్ణ రథంపై స్వామి వారు విహరించే సమయంలో చాలా మంది భక్తులకు స్వామి దర్శనం కావడం లేదని చెప్పారన్నారు. దీంతో రథం ఎత్తును 2.6 అడుగులు పెంచడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీనికోసం బీహెచ్‌ఈఎల్ వారు రథాన్ని పరిశీలించా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయానికి అందించిన 18.60 ఎకరాల భూమిని అన్యా క్రాంతం కాకుండా కాపాడు కోవడం కోసం సరిహద్దు రాళ్లు నాటనున్నట్లు వివరించారు. అభివృద్ధి పనులలో భాగంగా ఆలయం ముందున్న పుష్కరిణిని ముందు జరపడానికి బోర్డు తీర్మానించినట్లు ఈవో తెలిపారు. గతంలో ఆలయ అవసరం కోసం దళితుల సత్రాన్ని తీసుకున్నట్లు గుర్తుచేశారు. దీనికి ప్రత్యామ్యాయంగా మరగదాంబిక కల్యాణ మండపాలలో రెండు బ్లాకు కేటాయించి వారికి రూ.50 లక్షలు అందించడానికి తీర్మానించినట్లు తెలిపారు. కల్యాణ మండపానికి రూ. 10 లక్షలతో మరమ్మతులు, రంగులు వేయడానికి తీర్మానం చేసినట్లు తెలిపారు. దీనికి ప్రభుత్వ అనుమతి లభించాక పనులు ప్రారంభి స్తామన్నారు. ఇందుకోసం కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఆలయ బోర్డు సభ్యులు ఊట్లనాగరాజునాయుడు, చంద్ర శేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరేష్, శివ ప్రసాద్, సుబ్ర హ్మణ్యంరెడ్డి, సతీష్, చంద్రకళ, అన సూయ, వసంత, సునీత, సంధ్యారాణితో పాటు ఈఈ వెంకటనారాయణ, డీఈవో సాగర్‌బాబు, ఏఈవోలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిమానోత్సవాలకు
# సౌకర్యాలు కల్పించండి

ఎమ్మెల్యే బేబీ నాయన



**బొబ్బిలి, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** బొబ్బిలి పట్టణ పరిధిలోని గొల్లపల్లి దాడితల్లి, పాత బొబ్బిలి సరేపోలమ్మ సిరిమానోత్సవాలు ఈ నెలాఖరున జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలగనీయవద్దని ఎమ్మెల్యే బేబీనాయన ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి, ఇతర ఇంజనీరింగ్ అధికా రులతో బుధవారం సాయంత్రం ఆయన తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, సిరిమానుల ఊరేగింపు జరిగే రహదారులన్నీ సక్రమంగా ఉం చాలన్నారు. మరమ్మతులు అవసరమైతే చేపట్టాలని ఆదేశించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా భోజరాజపురం మున్సిపల్ ప్రధాన వాటర్‌వర్క్స్ నుంచి ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం తాగునీటిని రిజర్వా యర్లకు పంపింగ్ జరిగేలా పగడ్బ దీగా చర్యలు చేపట్టాలన్నారు.


పెద్దగెడ్డ రిజర్వాయర్ నుంచి వేగావతినదిలోనికి నీటిని విడుదల చేయాలని జిల్లా అధికారులను ఇప్పటికే కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు, డీఈఈ పెదిరెడ్ల కిరణ్ కుమార్, ఏఈలు పాల్గొన్నారు.

# పలు చోట్ల పింఛన్ల పంపిణీ



**ఉండ్రాంజవరం (తూర్పు గోదావరి) ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లతో వృద్ధులు, వికలాంగులు, వితంతువు లకు కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం మండలంలోని మోర్త గ్రామంలో మంత్రి పర్యటిం చారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్‌ను అందజేశారు. వృద్ధుల యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అందుకున్న లబ్ధిదారులు ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనంతరం ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు చేపట్టిన ఎన్‌రోల్మెంట్‌లో భాగంగా మోర్త ఎంపిపిఎస్-1 పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులచే అక్షరా భ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధి కారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **మండపేట :** పట్టణంలోని 10, 14 వార్డుల్లో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతీ కుటుంబానికి ఆర్థిక భరోసా వస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో శిరంగు ఈశ్వరరావు, శెట్టి రవి, పిట్టా రాజబాబు, సాధనాల చక్రపాణి, బడుగు రత్నంరాజు, చుండ్రు సోమరాజు, కొప్పిరెడ్డి రాజు, మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, తదితరులు పాల్గొన్నారు. **పెరవలి :** పెరవలి గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీలో ఏపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు ఆయన పింఛన్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కెయు ఆర్‌ఎల్.పద్మజ, గ్రామ సర్పంచ్ గంగోలు సీతమ్మ, ఎంపిటిసి ఎంపీటీసీ రాపాక ప్రమీల, నాయకులు బొడ్డు రామాంజనేయులు, పిప్పర రవికుమార్, అతికాల రామకృష్ణమ్మ, పంచా యతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# వారణాసి ఇప్పుడెందుకు గుర్తుకు వస్తోంది




రామాయణ పార్ట్ 1 టీజర్ వచ్చాక సోషల్ మీడియాలో పెద్ద చర్చ జరుగుతోంది. ముంబైలో దీని స్పెషల్ ప్రీమియర్ చూసిన మీడియా ప్రతినిధులు ఓ రేంజ్ లో ఎలివేషన్లు ఇచ్చాక అంచనాలు పెరిగిపోయాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని చూసిన చాలా మంది నాలుగు వేల కోట్ల స్థాయిలో బొమ్మ కనిపించలేదని పెదవి విరుస్తున్న వైనం ఎక్స్, ఇన్స్ టాలో గమనించవచ్చు. కొన్ని విజువల్స్ ఎక్స్ ట్రాడినరిగా ఉంటే మరికొన్ని టీవీ సీరియల్ తరహాలో ఉన్నాయనే కామెంట్స్ వినిపించాయి. ఫైనల్ అవుట్ ఫుట్ ఇలాగే ఉంటుందని చెప్పలేం కానీ రిలీజ్ నాటికీ క్వాలిటీలో ఖచ్చితంగా మార్పు ఉంటుంది. ఇదిలా ఉండగా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మహేష్ బాబు వారణాసి ప్రస్తావన తెస్తున్నారు కొందరు నెటిజెన్లు. గత ఏడాది హైదరాబాద్ లో లాంచ్ చేసిన టైటిల్ కాన్సెప్ట్ వీడియోని మళ్ళీ షేర్ చేస్తున్నారు. కథలో ఉద్దేశాన్ని, రాజమౌళి ప్రెజెంట్ చేసిన తీరుని ఉదహరిస్తూ జక్కన్నకు సాటివచ్చే వాళ్ళు ఎవరూ లేరంటూ కితాబుల వర్షం కురిపిస్తున్నారు. ఇక్కడ పోలిక సబబని చెప్పలేం కానీ రామాయణ టీమ్ గుర్తుపెట్టుకోవాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. రామాయణ రెగ్యులర్ మూవీ కాదు. భారతీయులకు ఒక ఎమోషన్. రాముడి కథను కొన్ని వందల వేలసార్లు చూసినా మళ్ళీ చూసేందుకు సిద్ధంగా ఉంటారు. అలాంటప్పుడు ఇంత పెద్ద క్యాస్టింగ్ ఉన్న గ్రాండియర్ నుంచి విపరీతంగా ఎక్స్ పెక్ట్ చేయడం సహజం. వావ్ అనిపించాల్సిందే. జస్ట్ బాగుందనే మాట సరిపోదు. దానికోసం ఎంత కష్టమైనా పడాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా కొన్ని వేలమంది ఈ ప్రాజెక్టు మీద పని చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి ల్యాండ్ మూవీగా నిలిచిపోవాలని నిర్మాత నమిత్ మల్హోత్రా కంకణం కట్టుకున్నారు. అయితే ఏఐ టెక్నాలజీ పెరిగిపోతున్న తరుణంలో డిఎన్ఈజి సంస్థ నుంచి జనాలు బెస్ట్ ఆశిస్తున్నారు. ఆ మోతాదు ఏ మాత్రం తగ్గినా ఒప్పుకునే పరిస్థితి లేదు. రెహమాన్, జిమ్మర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగున్నప్పటికీ ఇంకా హై ఉండాలని మ్యూజిక్ లవర్స్ కోరుతున్నారు. రామాయణ డిస్కషన్ ఇంకెక్కడి దాకా వెళ్తుందో చూడాలి.





## విస్మయపరిచే 'రామ' పరిచయం



బాలీవుడ్ లోనే కాదు భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదయిన సినిమాగా తెరకెక్కుతున్న రామాయణ పార్ట్ 1 టీజర్ ఇవాళ హనుమాన్ జయంతి సందర్భంగా రాముడి పాత్ర పరిచయంతో విడుదల చేశారు. కథగా చెప్పేందుకు కొత్త విషయం లేదు కానీ విజువల్స్ తోనే తమ విజన్ ఏ స్థాయిలో ఉందో చూపెట్టేందుకు ప్రయత్నించారు దర్శకులు నితేష్ తివారి, నిర్మాత నమిత్ మల్హోత్రా. కేవలం రాముడిని చూపించే కాన్సెప్ట్ కాబట్టి ఇతర ఆర్టిస్టులను రివీల్ చేయలేదు. ప్రపంచంలోనే అత్యున్నత విఎఫ్ఎక్స్ కంపెనీల్లో ఒకటైన డిఎన్ఈజి ఈ రామాయణలో భాగస్వామ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. 8 ఆస్కార్ అవార్డులు దక్కించుకున్న ఈ సంస్థ ఎప్పుడూ చూడని గ్రాఫిక్స్ ని ఈ ఎపిక్ డ్రామాలో చూపించబోతున్నట్టు ఇన్ సైడ్ టాక్. ఇక వీడియో విషయానికి వస్తే ఏఆర్ రెహమాన్, జిమ్స్ హ్యామర్ నేపథ్య సంగీతంలో ప్రతి క్షణం ఎలివేట్ అయ్యే స్థాయిలో అబ్బురపరిచే దృశ్యాలు రెండు నిమిషాల ముప్పై ఎనిమిది సెకండ్లు కట్టిపడేస్తాయి. నాలుగు వేల కోట్ల బడ్జెట్ అంటున్నారు కాబట్టి ఆ స్థాయిలో అనిపించాయా అంటే వెంటనే సమాధానం చెప్పడం కష్టం. ఎందుకంటే ఇది కేవలం శాంపిల్ మాత్రమే. రుచి చెప్పడానికి ఒక్క మెతుకు సరిపోతుంది కానీ ఇలాంటి కంటెంట్ విషయంలో తొందరపడి ఎలాంటి జడ్జ్ మెంట్లు ఇవ్వలేం. పైగా రిలీజ్ ఇంకా చాలా దూరం ఉంది కాబట్టి పరిమితంగా సీన్స్ చూపించాలన్న ఉద్దేశంతో కట్ చేసిన విధానం ఎన్నో విషయాలను దాచి పెట్టిందన్నది వాస్తవం. డేట్ ఇంకా నిర్ధారణగా చెప్పకపోయినా ఇదే సంవత్సరం దీపావళికి విడుదల కావడం పక్కా. మరోసారి దాన్ని టీజర్ లో నొక్కి చెప్పారు. సాయిపల్లవి సీతగా, యాష్ రావణుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా నటిస్తున్న రామాయణ ఇకపై ఎవరూ ఇంత గొప్పగా రామకథను చెప్పలేరన్న రీతిలో నితేశ్ తివారి తెరకెక్కిస్తున్నట్టు ఇన్ సైడ్ టాక్. ఈ స్థాయి అంచనాలను నిలబెట్టుకోగలిగితే వరల్డ్ వైడ్ వసూళ్లతో పెట్టిన పెట్టుబడి రికవరీ చేసుకోవచ్చు. అదే జరిగితే కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టినట్టే.

# శుభసూచకం... ప్రిమియర్లు ఫుల్

వేసవి సీజన్లో కొంచెం ముందుగానే రేసులోకి దిగింది 'ఉస్తాద్ భగత్ సింగ్'. కానీ ఈ చిత్రం టాలీవుడ్‌కు శుభారంభాన్ని అందించలేకపోయింది. ఆరంభ మెరుపుల తర్వాత ఆ సినిమా చల్లబడిపోయింది. తర్వాతి వారం వచ్చిన సినిమాలు ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాయి. కానీ ఈ వారం రాబోయే రెండు సినిమాలు మాత్రం ప్రేక్షకుల్లో బాగానే ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. శర్వానంద్ మోటార్ స్పోర్ట్స్ మూవీ 'బైకర్'తో పాటు.. సంగీత్ శోభన్ హీరోగా నటించిన ఫాంటసీ ఎంటర్టైనర్ 'రాకాస' ఈ శుక్రవారం బాక్సాఫీస్ బరిలో నిలిచాయి ఈ రెండు చిత్రాల మీద ఎంతో నమ్మకంగా ఉన్న మేకర్స్ ఒక రోజు ముందే పెయిడ్ ప్రిమియర్స్ ప్లాన్ చేశారు. హైదరాబాద్‌లో ఈ రెండు చిత్రాలకు రెండంకెల సంఖ్యలో షోలు పడుతున్నాయి. ముందు రెండు చిత్రాలకూ పరిమిత థియేటర్లలో కొన్ని షోలు వేయాలి అనుకున్నారు. కానీ బుకింగ్స్ ఓపెన్ అయ్యాక ఆ షోలకు వచ్చిన రెస్పాన్స్ చూశాక.. షోలు పెరుగుతూ వెళ్లాయి. 'బైకర్' మూవీకి ముందు ప్రిమియర్ మల్టీప్లెక్స్ థియేటర్లలో మాత్రమే షోలు మొదలుపెట్టి.. ఆ తర్వాత వేరే మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్లలో కూడా షోలు ఓపెన్ చేశారు. ఈ చిత్రానికి 30కి పైగానే ప్రిమియర్ షోలు పడుతున్నాయి హైదరాబాద్‌లో. మెజారిటీ షోలు సోల్డ్ ఔట్ దిశగా వెళ్తున్నాయి. ఇక 'బైకర్'తో పోలిస్తే 'రాకాస' చిన్న సినిమా అయినా.. దానికి కూడా పెద్ద సంఖ్యలోనే ప్రిమియర్లు పడుతున్నాయి. ఒక్కో మల్టీప్లెక్సులో రెండు మూడు షోలు వేస్తున్నారు. కొన్ని సింగిల్ స్క్రీన్లలో కూడా షోలు పడుతున్నాయి. దానికీ హైదరాబాద్‌లో షోల సంఖ్య 30 దాటిపోయింది. చాలా షోలు ఫుల్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. ఈ రెండు చిత్రాలకూ ఏపీలో వైజాగ్, విజయవాడల్లోనూ ప్రిమియర్స్ వేస్తున్నారు. వాటికీ రెస్పాన్స్ బాగుంది. మొత్తానికి ప్రిమియర్స్ బుకింగ్స్ చూస్తుంటే ఎంతో ఆశాజనకంగా ఉంది. రెండూ బలమైన కంటెంట్ ఉన్న సినిమాల్లానే కనిపిస్తున్నాయి. ప్రిమియర్స్ నుంచి పాజిటివ్ టాక్ వస్తే.. శుక్రవారం రెండు చిత్రాలకూ మంచి ఓపెనింగ్స్ ఆశించవచ్చు. వీకెండ్లో థియేటర్లు కళకళలాడొచ్చు.






# బిజినెస్ న్యూస్



## మైనస్ 1526 పాయింట్ల నుంచి 185 -లోకి సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం భారీ నష్టాల్లో ట్రేడైన సూచీలు.. ఆఖర్లో కోలుకుని లాభాల్లో ముగిశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ బలోపేతం కావడం, అన్ని రంగాల్లో ఎంపిక చేసిన స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కారణంగా సూచీలు రాణించాయి. ఇంట్రాడేలో 1526 పాయింట్ల నష్టం నుంచి సెన్సెక్స్ కోలుకోవడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 72,262.05 పాయింట్ల (క్రితం ముగింపు 73,134.32) వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 71,545.81 వద్ద కనిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత క్రమంగా కోలుకున్న సూచీ.. చివరకి 185.23 పాయింట్ల లాభంతో 73,319 వద్ద ముగిసింది. నిఫ్టీ 33.70 పాయింట్ల లాభంతో 22,713 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 157 పైసలు కోలుకుని 93.13గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. ఏషియన్ పెయింట్స్, ఎటర్నల్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్స్ నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 108 డాలర్లు, బంగారం ఔన్సు 4616 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## లక్ష్యం దాటిన పరోక్ష పన్ను వసూళ్లు.. ఆ ఒక్కటీ మిస్



దేశంలో పరోక్ష పన్ను వసూళ్లు లక్ష్యాన్ని దాటాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం రూ.15.52 లక్షల కోట్ల మేర పరోక్ష పన్నుల వసూళ్లను లక్ష్యంగా పెట్టుకోగా.. వాస్తవ వసూళ్లు ఆ అంచనాలను మించాయని ప్రభుత్వవర్గాలు గురువారం వెల్లడించాయి. కస్టమ్స్, ఎక్సైజ్, జీఎస్టీ కలిపి సవరించిన అంచనాలు రూ.15.52 లక్షల కోట్లు దాటినట్లు పేర్కొన్నాయి. వాస్తవంగా ఎంత మొత్తం వచ్చిందనే వివరాలు వెల్లడించకుండా.. ఏ పన్ను రూపంలో ఎంత శాతం పన్ను వసూలైందనే వివరాలను అధికారులు వెల్లడించారు. కస్టమ్స్ డ్యూటీ అంచనాలతో పోలిస్తే 102 శాతం వసూలైందని, ఎక్సైజ్ డ్యూటీ 101 శాతం, సీజీఎస్టీ 100.8% వసూలైందని అధికార వర్గాలు వెల్లడించాయి. మొత్తంగా జీఎస్టీ, ఇతర పన్నులు కలిపి పరోక్ష పన్ను వసూళ్లు 101.2 శాతంగా ఉన్నట్లు తెలిపాయి. మిగిలిన అన్ని పన్నుల లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ.. ఒక్క పాన్ మసాలాపై విధించిన హెల్త్ నేషనల్ సెక్యూరిటీ సెస్సు మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది. 40 శాతం జీఎస్టీ రేటుకు అదనంగా ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి ఈ ప్రత్యేక సెస్సును కేంద్రం వసూలు చేస్తోంది. ఈ సెస్సు రూపంలో రూ.2,330 కోట్లు వస్తాయని ప్రభుత్వం భావించగా.. కేవలం 63 శాతం మాత్రమే లక్ష్యాన్ని చేరుకుంది. కొత్తగా ప్రవేశపెట్టిన పన్ను కావడం వల్ల ఈ తగ్గుదల ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఈ సెస్సు రూపంలో రూ.14 వేల కోట్లు రాబట్టాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## రోడ్‌స్టర్ ధరను రూ.60 వేలు తగ్గించిన ఓలా ఎలక్ట్రిక్



ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ తన ప్రీమియం మోటార్ సైకిల్ రోడ్‌స్టర్ ఎం 9.1ఎక్స్ట్ర ధరను భారీగా తగ్గించింది. 4680 భారత్‌సెల్‌పై రూపొందిన ఈ బైక్ ధరను ఏకంగా రూ.60 వేలు తగ్గిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ప్రస్తుతం దీని ధర రూ.1,89,999 ఉండగా.. రూ.1,29,999కు తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. ఓలా తన గిగా ఫ్యాక్టరీలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బ్యాటరీ సెల్ (4680 భారత్ సెల్‌ను) ఈ మోటార్ సైకిల్‌లో వినియోగించింది. ఈ సెల్ తయారీ వేగవంతం చేసిన నేపథ్యంలో దీని ధరలు తగ్గుముఖం పట్టాయని తెలిపింది. ఈ ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేయడంలో భాగంగా రోడ్‌స్టర్ మోటార్ సైకిల్ ధరను భారీగా తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. అయితే, ఈ మోటార్ సైకిల్‌ను లిమిటెడ్ టైమ్ విండోలో మాత్రమే కొనుగోలుకు అనుమతిస్తారు. ఏప్రిల్ 3న సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు కొనుగోలు విండోను తెరవనున్నట్లు ఓలా ప్రతినిధి తెలిపారు. రోడ్‌స్టర్ అందుబాటును బట్టి ఎప్పటికప్పుడు పర్చేజ్ విండో సమయాలను వెల్లడిస్తామని పేర్కొంది. ఓలా ఎలక్ట్రిక్ రోడ్‌స్టర్ 9.1 ఒకసారి ఛార్జింగ్ చేస్తే 500 కిలోమీటర్లు వరకు ప్రయాణించొచ్చని కంపెనీ చెబుతోంది. ప్రస్తుత #EndICEAge క్యాంపెయిన్‌లో ఈ బైక్‌కు ఐదింతల డిమాండ్ పెరిగిందని ఓలా పేర్కొంది.

## ఆ ఒక్క ప్రశ్నతో మా సంస్థ ఉద్యోగి రాజీనామాను ఆపాను..



అప్పుడప్పుడే భవిష్యత్తుకు బాటలు వేసుకుంటూ ఎదిగే స్టార్టప్‌లకు ప్రతి ఉద్యోగి కీలకమే. ఒక్క ప్రతిభావంతుడు సంస్థను వీడినా.. ఆ స్థానాన్ని భర్తీ చేయడం కష్టమవుతుంది. అలాంటి పరిస్థితే డిజిటల్ క్రియేటివ్స్ సంస్థకు వచ్చింది. కానీ ఆ స్టార్టప్ సీఈఓ ప్రీతీ మాలిక్ అడిగిన ఒక్క ప్రశ్న ఉద్యోగి ఎటూ వెళ్లకుండా ఆపింది ఈ మేరకు ప్రీతి షేర్ చేసిన లింక్డిన్ పోస్టు వైరల్ అవుతోంది. సంస్థ పనితీరుకు సంబంధించిన అంశాలపై ప్రీతీ మాలిక్ ఒక్కో ఉద్యోగితో మాట్లాడాలని సిద్ధమైవచ్చారు. సరిగ్గా అప్పుడే ఒకరు అనూహ్యంగా రాజీనామా లేఖ ఇచ్చారు. అతడు పనిలో ఎంతో చురుగ్గా ఉంటాడని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం ఇష్టం లేక ఒక ప్రశ్న వేశానని చెప్పారు. దానిని ఆమె గేమ్ ఛేంజింగ్ ప్రశ్నగా పేర్కొన్నారు. "మీరు వెళ్లిపోవాలనుకుంటు న్నారు కదా..? అసలు మీకు ఎలాంటి రోల్ సరిపోతుందని భావిస్తున్నారు..?అని ప్రశ్నిం చినట్లు చెప్పారు. దాంతో అతడు రాజీనామా వెనక ఉన్న కారణాన్ని చెప్పేశారు. నన్ను ఆటోమేషన వర్క్‌కోసం హైర్ చేసుకున్నారు. ఆ పనిని నేను ఆస్వాదిస్తూ చేస్తున్నా. కానీ దాన్నుంచి దృష్టి మళ్లేలా పదేపదే వేర్వేరు పనులు చేయాల్సి రావడం విసుగుపుట్టిస్తోంది ' అని సమాధానం ఇచ్చారు. "అధిక వేతనం కోసం అతడు సంస్థను వీడటం లేదని నాకు అర్థమైంది. తాను చేస్తోన్న పనుల మధ్య పొంతన లేకపోవడం వల్లే ఆ నిర్ణయం తీసుకున్నారు. మేం అప్పగించిన ఆటోమేషన్ పని విషయంలో అతడిపై ఫిర్యాదుల్లేవు. కానీ తర్వాత అతడిపై పడిన విసుగుపుట్టించే పనుల వల్ల.. ఏకాగ్రత కోల్పోయారు. దాంతో అతడు ఆటోమేషన్ మీద దృష్టి సారించేలా చర్యలు తీసుకున్నాం. ఈ వ్యవహారంలో నాకో విషయం అర్థమైంది. జీతం పెంచడం, ప్రోత్సాహకాలు ఇవ్వడం ఒక్కటే ఉద్యోగిని సంస్థలో కొనసాగేలా చేయదు. తాము చేస్తోన్న పని తమ ఎదుగుదలకు ఉపయోగపడుతుందా అని ఉద్యోగికి అనిపించడం కూడా కీలకమని గుర్తించాను. ఆ ఒక్క ప్రశ్న కంపెనీకి, ఆ ఉద్యోగికి మేలు చేసింది" అని తన అనుభవాన్ని వెల్లడించారు.

### ఈనెల 6న చింతలపూడి లో

# సిపిఐ పార్టీ సమావేశం



**కొయ్యూరు, ఏప్రిల్ 02, నేటి మనదేశమ్ :** చింతలపూడి లో సిపిఐ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు తెలిపారు. సోమవారం జరిగే ఈ సమావేశానికి అల్లూరి సీతారామరాజు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని కావున మండల సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఉల్లి సూరిబాబు కోరారు.

# ఆటిజం వ్యాధి కాదు

### - అంతర్జాతీయ ఆటిజం దినోత్సవం - ఏప్రిల్ 2న

డాక్టర్. సుష్మా లెంక
కన్సల్టెంట్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్
కిమ్స్ కడల్స్, విశాఖపట్నం



**విశాఖపట్నం, ఏప్రిల్ 02, నేటి మనదేశమ్ :** "ఆటిజం మరియు మానవత్వం -- ప్రతి జీవితం విలువైనదే" అనే థీమ్‌తో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నాం. ఆటిజం అనేది వ్యాధి కాదు. ఇది మనుషులు ఆలోచించే విధానం, మాట్లాడే తీరు, ప్రపంచాన్ని చూసే విధానంలో ఉండే సహజ భిన్నత్వం. ఈ ఏడాది థీమ్ ప్రతి ఆటిజం ఉన్న వ్యక్తికీ సమాన గౌరవం, హక్కులు, విలువ ఉన్నాయని గుర్తు చేస్తోంది.

"ఆటిజం" అంటే అక్షరార్థంగా "తనలో తాను ఉండటం" అని అర్థం. ఇది పిల్లల్లో అభివృద్ధి సంబంధిత పరిస్థితి. సామాజిక సంబంధాలు, సంభాషణ సామర్థ్యంపై ప్రభావం చూపుతుంది. అలాగే కొన్ని పునరావృత ప్రవర్తనలు కనిపిస్తాయి. ఇవి సాధారణంగా 12 నెలల వయస్సు నుంచే గమనించవచ్చు.

**ఆటిజం ప్రధాన లక్షణాలు:**

పిల్లలు ఆడేటప్పుడు తల్లిదండ్రుల వైపు చూడకపోవడం, నవ్వు లేదా స్పందన తక్కువగా ఉండటం, పేరు పిలిచినా వెంటనే తిరిగి చూడకపోవడం, తల్లిదండ్రులు చూపిన దిశలో చూడకపోవడం, చుట్టూ జరుగుతున్న కార్యకలాపాల్లో పాల్గొనాలనే ఆసక్తి లేక పోవడం, చేతులు ఊపడం, చుట్టూ తిరగడం, ఊగడం వంటి పునరావృత కదలికలు, ఒకే రకమైన రోజువారీ అలవాట్లకు కట్టుబడి ఉండటం, చిన్న మార్పులకే ఆందోళన చెందడం, వెలుగు, శబ్దం, స్పర్శ లేదా నొప్పిపై అధిక లేదా తక్కువ స్పందన

**ఆటిజం ప్రమాద కారకాలు:**


ఆటిజం జన్యు, గర్భధారణ సమయంలోని పరిస్థితులు, పర్యావరణ ప్రభావాల కలయిక వల్ల వస్తుంది. పరిశోధనల ప్రకారం 40-50 శాతం వరకు పర్యావరణ కారణాల పాత్ర ఉంది. ముఖ్యంగా అధిక స్క్రీన్ టైమ్ (మొబైల్, టీవీ) ఒక ప్రమాద కారకంగా భావిస్తున్నారు.

పిల్లల్లో ఆటిజాన్ని త్వరగా గుర్తించడం చాలా ముఖ్యమైనది. దీని ద్వారా సరైన సమయంలో చికిత్స, ప్రత్యేక శిక్షణలు అందించవచ్చు. ఆటిజం ఉన్న పిల్లలను పెంచడం ఒక సవాల్ అయినప్పటికీ ఎంతో సంతృప్తినిచ్చే ప్రయాణం.

తల్లిదండ్రులకు సూచనలు:-రోజు వారీ పనులకు ఒక క్రమాన్ని ఏర్పాటు చేసి, చార్ట్‌ల ద్వారా పిల్లలకు చూపించడం-సులభమైన, స్పష్టమైన మాటలతో మాట్లాడటం, అవసరమైతే సంకేతాలు లేదా చిత్రాల సహాయం తీసుకోవడం-పిల్లల్లో సామాజిక నైపుణ్యాలు పెంచేందుకు టర్న్ టేకింగ్, పాత్రధారణ ఆటలు ప్రోత్సహించడం- స్క్రీన్ టైమ్ తగ్గించి, పిల్లలతో నాణ్యమైన సమయం గడపడం సమాజంగా మనందరికీ ఒక బాధ్యత ఉంది. సహనం చూపించడం, విమర్శలు చేయకుండా అర్థం చేసుకోవడం, అందరినీ సమానంగా చూడడం వంటి చిన్న చర్యలు కూడా పెద్ద మార్పు తీసుకురాగలవు. అవగాహనతో పాటు అంగీకారం కూడా అవసరం. వారి భిన్నత్వాన్ని గౌరవిద్దాం,

### వైజాగ్ ఇనార్బిట్ మాల్‌లో కొత్త స్టోర్ ప్రారంభంతో

## తన రిటైల్ నెట్‌వర్క్‌ను పటిష్టం చేసుకున్న 'ది బాడీ షాప్'




**విశాఖపట్నం, ఏప్రిల్ 02, నేటి మనదేశమ్ :** బ్రిటన్‌లో పుట్టిన ప్రఖ్యాత నైతిక సౌందర్య బ్రాండ్ అయిన 'ది బాడీ షాప్', విశాఖపట్నంలోని ఇన్‌ఆర్బిట్ మాల్‌లో తన సరికొత్త స్టోర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. జంతువులపై పరీక్షించని చర్మ సంరక్షణ, కేశ సంరక్షణ, సుగంధ ద్రవ్యాల శ్రేణిని వైజాగ్ నగర నడిబొడ్డుకు తీసుకువస్తూ, దక్షిణ భారతదేశం అంతటా ఈ బ్రాండ్ విస్తరణలో ఈ ప్రారంభోత్సవం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. సంప్రదాయ రిటైల్ విధానానికి అతీతంగా, ఇన్‌ఆర్బిట్ మాల్ స్టోర్ ఆంధ్రప్రదేశ్ గొప్ప వారసత్వంలో పాతుకు పోయిన ఒక ఇంద్రియ అనుభూతిని అందిస్తుంది. ఈ స్టోర్ డిజైన్, ప్రత్యేకంగా చేతితో గీసిన ఒక కుడ్యచిత్రం ద్వారా అరకు లోయ కాఫీ సంస్కృతికి నివాళులర్పిస్తుంది. ఈ కళాకృతి కాఫీ గింజ ప్రయాణాన్ని చిత్రిస్తుంది, వాటిని పెంచే దృఢమైన మహిళలను కీర్తిస్తుంది. ఇది ఆ ప్రాంతపు సాంస్కృతిక గుర్తింపును, కమ్యూనిటీ ఫెయిర్ ట్రేడ్, కాన్షియస్ బ్యూటీ పట్ల ది బాడీ షాప్ ప్రపంచవ్యాప్త నిబద్ధతతో సజావుగా మిళితం చేస్తుంది. "ది బాడీ షాప్‌లో, మా ఉత్పత్తులకు, మేం సేవ చేసే కమ్యూనిటీలకు మధ్య వారధిగా పనిచేసే రిటైల్ ప్రదేశాలను సృష్టించడానికి మేం కృషి చేస్తాం" అని ది బాడీ షాప్ ఇండియా చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ విశాల్ చతుర్వేది అన్నారు. "విశాఖ పట్నంలో, మేం ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తిని చాటి చెప్పాలనుకున్నాం. అరకు లోయ నుండి ప్రేరణ పొంది, హస్తకళ, మహిళల నేతృత్వంలోని జీవనోపాధుల స్థానిక కథనాన్ని మా స్టోర్ డిజైన్‌లో పొందుపరిచాం. ఇది కేవలం ఒక స్టోర్ మాత్రమే కాదు; ఇది ఈ ప్రాంతపు గుర్తింపునకు, నైతిక వనరుల సేకరణ పట్ల మా ఉమ్మడి విలువలకు ఒక వేడుక" అని అన్నారు.

ఇన్‌ఆర్బిట్ మాల్‌లో ఈ ప్రారంభోత్సవం, భారతదేశంలో అందుబాటును మెరుగు పరుస్తూనే, ప్రతి స్టోర్ ప్రత్యేకంగా, సందర్భోచితంగా, స్థానిక వాతావరణంతో గాఢంగా అనుసంధానమై ఉండేలా చూసుకునే 'ది బాడీ షాప్' యొక్క కొనసాగుతున్న రిటైల్ విస్తరణ వ్యూహాన్ని నొక్కి చెబుతోంది.

# అమెరికాపై కనకవర్షం..

## వెనెజువెలా నుంచి రూ.923 కోట్ల విలువైన బంగారం



అమెరికాపై కనకవర్షం కురుస్తోంది. వెనెజువెలా నుంచి 100 మిలియన్ డాలర్ల (రూ.923 కోట్లు) విలువైన బంగారం యూఎస్‌కు వచ్చింది. ఈ విషయాన్ని అగ్రరాజ్య హోం మంత్రి డగ్ బర్గమ్ ధ్రువీకరించారు. "శుక్రవారం ఆ బంగారం వచ్చింది. ఇంకా ఆ దేశంలో 500 బిలియన్ డాలర్ల విలువైన బంగారం వనరులు ఉన్నాయి" అని వెల్లడించారు. వెనెజువెలా ప్రభుత్వ ఆధ్వర్యంలోని బంగారం మైనింగ్ కంపెనీ మినర్వెన్‌తో లావాదేవీలకు అనుమతిస్తూ అమెరికా ఇప్పటికే లైసెన్స్ జారీ చేసింది. ఆ సంస్థతో కలిసి తవ్వకాలు చేపట్టింది. ఇటీవల వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌తో బర్గమ్ భేటీ అయ్యారు. అలాగే అమెరికా మైనింగ్, మినరల్ కంపెనీలతోనూ చర్చలు జరిపారు. ఈ పరిణామాల తర్వాతే మంత్రి స్పందన వచ్చింది. ఖనిజ సంపన్న ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న సంస్థలకు భద్రత కల్పిస్తామని డెల్సీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో గెరిల్లా దళాలు, ఇతర వర్గాలు చురుగ్గా ఉంటాయి. ఎఇక, తాజా లైసెన్స్ కింద ఉత్తరకొరియా, రష్యా, ఇరాన్, క్యూబాకు చెందిన వ్యక్తులు, సంస్థలతో మినర్వెన్ ఒప్పందాలు చేసుకోవడంపై నిషేధం ఉంది. ఎ

వెనెజువెలాలో సమృద్ధిగా ఉన్న కీలక ఖనిజాలపై చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కొనేలా ట్రంప్ యంత్రాంగం ఈ చర్యలు తీసుకుంటోంది. డ్రగ్స్ అక్రమ రవాణా పేరు చెప్పి ఆ దేశ నాయకుడు నికొలస్ మదురోను అమెరికా బంధించి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. దీనివెనక ప్రధాన ఉద్దేశం చైనాను ఈ దేశాలకు దూరం పెట్టడమే. లాటిన్ అమెరికా దేశాల్లో డ్రాగన్ ప్రాబల్యం క్రమంగా పెరుగుతూ వస్తోంది.

అది అగ్రరాజ్యాన్ని కలవరపాటుకు గురిచేస్తోంది. దాంతో ఆయా దేశాల్లో వనరులను నియంత్రణలోకి తెచ్చుకునేందుకు తన అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకునే పనిలో ఉంది.

## 7 గంటలపాటు ప్రయాణించి వెనక్కి మళ్లిన ఇండిగో విమానం



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఢిల్లీ నుంచి మాంచెస్టర్ కు బయలుదేరిన ఇండిగో విమానం యూటర్న్ తీసుకుంది. ఇథియోపియా సరిహద్దులో ప్రవేశిస్తున్న సమయంలో గగనతల ఆంక్షల కారణంగా ఏడు గంటల పాటు ప్రయాణించిన విమానం వెనక్కి మళ్లాల్సి వచ్చినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది. ఇండిగో తెలిపిన వివరాల మేరకు .... తమ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం సోమవారం తెల్లవారుజామున ఢిల్లీ నుంచి మాంచెస్టర్ బయల్దేరింది. పశ్చిమాసియాలో పలు దేశాల గగనతలాలు మూసి ఉండడంతో.. మరోమార్గంలో గల్ఫ్ ఆఫ్ అడెన్, ఆఫ్రికా మీదుగా ఏడు గంటలపాటు ప్రయాణించి ఇథియోపియా సరిహద్దుకు చేరుకుంది. మరో నాలుగు గంటల్లో మాంచెస్టర్ చేరుకోవాల్సి ఉండగా, చివరి నిమిషంలో ఇథియోపియా ప్రభుత్వం గగనతల ఆంక్షలు విధించింది. దీంతో విమానం వెనక్కి మళ్లాల్సి వచ్చింది. ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించే అవకాశాలపై సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు విమానయాన సంస్థ అధికారులు వెల్లడించారు.

## బ్రిటన్‌లో టెలిసర్జరీ క్లినికల్ సేవ ప్రారంభం



లండన్: బ్రిటన్‌లో తొలి టెలిసర్జరీ క్లినికల్ సేవ విజయవంతంగా ప్రారంభమైంది. లండన్‌లో నిపుణులైన వైద్యులు దీనిద్వారా జిబ్రాల్టర్‌లో ఉన్న రోగులకు దూర నియంత్రణ సాంకేతికతతో శస్త్రచికిత్స సేవలు అందించగలుగు తున్నారు. జిబ్రాల్టర్ హెల్త్ అథారిటీతో కలిసి లండన్లోని కింగ్స్ కాలేజ్ ఆసుపత్రి, గైస్ ఆసుపత్రిలో కన్సల్టెంట్ యూరాలజిస్టుగా ఉన్న డాక్టర్ కల్యాణ్ గుదారు నాయకత్వంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలుచేశారు. ఇప్పటివరకు జిబ్రాల్టర్‌లోని రోగులు కొన్ని శస్త్రచికిత్సల కోసం లండన్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు టెలిసర్జరీ అందుబాటులోకి రావడంతో అదేస్థాయి నాణ్యమైన సేవలు స్థానికంగానే అందుబాటులోకి వచ్చాయి. ఈ విధానంలో రెండు శస్త్రచికిత్సలు పూర్తికాగా మూడోది త్వరలో చేయనున్నారు. భౌగోళిక దూరాలను అధిగమించి నిపుణ వైద్యసేవల్ని రోగులకు చేరువ చేయడానికి ఆధునిక సాంకేతికత దోహదపడుతోందని డాక్టర్ కల్యాణ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రపంచ వైద్యరంగంలో టెలిసర్జరీ వైద్య సేవల విస్తరణకు ఇది స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

### ట్రంప్‌ను వదిలిపెట్టం !

### ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి లారిజాని

టెహ్రాన్ : సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీని హత్య చేసిన అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజాని హెచ్చరించారు. ఖమేనీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఆయన.. తమ నాయకుడి హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'మేం ట్రంప్‌ను వదిలిపెట్టం. ఖమేనీ హత్యకు ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే.

## 4, 5 తేదీల్లో లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రిలో హెచ్పీవీ వ్యాక్సినేషన్ శిబిరం...

**విశాఖపట్నం, ఏప్రిల్ 02, నేటి మనదేశమ్ :** మహిళల్లో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నియంత్రణకు ఈ నెల 4,5 తేదీల్లో సీతమ్మధారలోని లయన్స్ క్యాన్సర్ ఆస్పత్రిలో హెచ్పీవీ వ్యాక్సినేషన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ పేర్కొన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్ ఆఫ్ వైజాగ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా విశాఖ పట్నం పోర్టు సహకారంతో ప్రభుత్వం క్వీన్ మెరీలో చదువుతున్న 9నుండి 14ఏళ్ల లోపు ఆడ పిల్లలకు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 13, 14, 15 తేదీల్లో లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రిలో నిర్వహించిన వాక్సినేషన్ శిబిరంలో తొలి డోస్ వేసుకున్న వారు మాత్రమే ఈ శిబిరానికి హాజరు కావాలని కోరారు. క్యాన్సర్ నిరోధక ఈ వాక్సినేషన్ కార్యక్రమం ఈ నెల నాలుగో తేదీ ఉదయం 10 గంటలకు మొదలవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ,లయన్స్ క్యాన్సర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వర రావులు అతిథులుగా హాజరవుతారని తెలి పారు. ఈ అవకాశాన్ని బాలికలు విని యోగించుకోవాలని డాక్టర్ షిరీన్ రహమాన్ కోరారు.

### గంగవరం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా...

## మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా



**విశాఖపట్నం, ఏప్రిల్ 02, నేటి మనదేశమ్ :** గాజువాక నియోజకవర్గం గంగవరంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిస్థితులు, విద్యాబోధనపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యత, సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. భోజనం సరిగా లేకపోతే వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. భోజనం సిద్ధమైన తరువాత ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించి, సరైనదని నిర్ధారించిన తర్వాతే విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా లీప్ యాప్ వినియోగాన్ని తప్పనిసరి చేయాలని పల్లా సూచించారు. విద్యార్థుల భోజనం నాణ్యతపై తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, ఫిర్యాదులు లీప్ యాప్ ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ఐవీఆర్ఎస్ ద్వారా కూడా తరచూ తల్లిదండ్రుల ఫీడ్‌బ్యాక్ సేకరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని, నిర్లక్ష్యం లేదా ఎటువంటి తప్పిదం జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలలో విద్యాబోధన తీరు, హాజరు వివరాలు, మౌలిక వసతులు, పరిశుభ్రతపై కూడా పల్లా సమీక్ష నిర్వహించారు.

ప్రతి విద్యార్థి మెరుగైన విద్యను అందుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే నాణ్యతతో కూడిన విద్య, సదుపాయాలు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

## అంతర్జాతీయ న్యాయం చచ్చుబడిపోయింది !

### - ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడి నేపథ్యంలో రష్యా వ్యాఖ్య
### - భద్రతా మండలి పి-5 భేటీకి పిలుపు

మాస్కో / టెహ్రాన్ : ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధోన్మాదంతో దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ న్యాయం చచ్చుబడి పోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై చర్చించేం దుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు (పి-5) తక్షణమే భేటీ కావాలని పిలుపునిచ్చింది. ప్రపంచ భద్రత, సుస్థిరతలపై చర్చించేందుకు పి-5లోని రష్యా, చైనా, అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ భేటీ కావాలని తమ అధ్యక్షులు పుతిన్ కోరుకుంటు న్నారని రష్యా ప్రభుత్వ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. ఆదివారం ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ పుతిన్ ప్రతిపాదన మేరకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు భేటీ కావాల్సిన అవసరం ఉందన్నారు. కోవిడ్-19 సంక్షోభ కాలానికి ముందు కూడా ఒకసారి ఇదే ప్రతిపాదనను పుతిన్ చేశారని ఆయన గుర్తు చేశారు.

# "నగరంలో అంబరాన్నంటిన అమరావతి రాజధాని సంబరాలు."

- పార్లమెంటులో అమరావతి ఏపీకి శాశ్వత రాజధానిగా చట్టబద్ధత వచ్చిన వేళ ఆనంద వేడుకలు
- ప్రజలు, విద్యార్థులు, యువత,అధికారులు, మహిళలలో ఉప్పొంగిన సంతోషం
- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖపట్నం, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** ఆంధ్ర ప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతి బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించడంతో ప్రజల్లో అపార ఆనందాన్ని నింపిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా అమరావతి శాశ్వత రాజధానిగా చట్టబద్ధత వచ్చిన సందర్భంగా నగరంలో అమరావతి రాజధాని సంబరాలు ఘనంగా జరిగాయని,ఈ ఘనతకు జీవీఎంసీ పరిధిలో గురువారం సాయంత్రం ప్రజలు, విద్యార్థులు, యువత,అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆర్పీలు,మహిళలలు, జోనల్ కమిషనర్లు, సచి వాలయాల సిబ్బంది ఆనందంతో ఉప్పొంగుతూ ఈ చారిత్రాత్మక విజయాన్ని ఘనంగా జరుపుకున్నారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలియజేశారు. నగరంలో క్యాండిల్ ర్యాలీలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి సంబరాలు చేపట్టారన్నారు. నగరంలో గల అన్ని జీవీఎంసీ జోనల్ కార్యాలయాలలో సచివాలయాల పరిధిలో అధిక సంఖ్యలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆర్పీలు ఈ వేడుకలలో పాల్గొని రంగురంగుల ముగ్గు లను అలంకరించి, దీపాలతో అమరావతి రాజధానికి స్వాగతిస్తూ ఆనందోత్సాహం పంచుకుని ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారన్నారు. యువత బైక్ ర్యాలీలు చేపట్టారన్నారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ నగరంలో సంబరాలు కొనసాగాయని కమిషనర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఆనంద వేడుకలలో జోనల్ కమిషనర్లు , ఉన్నతాధికారులు, ఎస్ ఎస్ జి మహిళలు, ఆర్పీలు, సచి వాలయాల సిబ్బంది, జీవీఎంసీ అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కూడళ్ల లో ఫ్రీ లెఫ్ట్ ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి...

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





**విశాఖపట్నం, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** నగరంలో వాహనాలు రాకపోకలు అధికంగా పెరుగుతున్న దృష్ట్యా పలు కూడళ్ల లో ఫ్రీ లెఫ్ట్ ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తూర్పు జోన్ పరిధిలోని విమ్స్ హాస్పిటల్ నుండి విశాఖ వ్యాలీ స్కూల్ జంక్షన్ వరకు మరల హనుమంతు వాక జంక్షన్ వరకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు ముఖ్యంగా నేషనల్ హైవేలో హనుమంతు ఒక జంక్షన్ నుండి విశాఖ వ్యాలీ జంక్షన్ , పరిసర ప్రాంతాలలో వాహనాల రాకపోకలు అధికంగా పెరుగుతున్నందున విపరీతంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతున్నందున ఆ ప్రాంతాలలో వాహనాలు,ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఫ్రీ లెఫ్ట్ లు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు సూచించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జంక్షన్లలో ఫ్రీ లెఫ్ట్ ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. శాసనసభ్యుల సూచనలు మేరకు ఆదర్శ నగర్ ఓల్డ్ డైరీ ఫారం జంక్షన్ వద్ద ఇరువైపులా ఫ్రీ లెఫ్ట్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ఈ ప్రాంతంలో నేషనల్ హైవే అథారిటీ, జీవీఎంసీ సంయుక్తంగా ఫ్రీ లెఫ్ట్ అభివృద్ధికి కార్యచరణ చేపట్టేందుకు నేషనల్ హైవే అథారిటీ వారితో మాట్లాడి సంయుక్త కార్యచరణ చేపట్టేందుకు సిద్ధం చేయాలన్నారు. ఆదర్శనగర్ ఇందిరా నగర్ వద్ద హైవే రోడ్డులో కాలువ నిర్మించినట్లయితే రోడ్డు వెడల్పు అవుతుందని అందువలన సర్వీస్ రోడ్డు వెడల్పు పెరిగి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉంటుందని అందుకు కావలసిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాలాక్షి నగర్ మొదటి, రెండు రోడ్లను, కైలాసగిరి రోడ్డు తదితర ప్రాంతాలను ఫ్రీ లెఫ్ట్ లు ఏర్పాటుకు కావలసిన ప్రణాళికలు యుద్ధం చేయాలని, శాసనసభ్యులు సూచన మేరకు హనుమంతవాక జంక్షన్లో విశాలాక్షి నగర్ వెళ్లే కుడివైపు ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలంలో ఆకర్షణీయంగా గ్రీనరీ , ఫౌంటైన్ ఏర్పాటు చేసి ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేటట్లు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శాంతిరాజుకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం 9 వ వార్డు వెటర్నరీ కాలనీలో పారిశుధ్య పనులను జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ శివప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి ఆలసత్వం వహించరాదని పిన్ పాయింట్ వారీగా పారిశుధ్య కార్మికులను సర్దుబాటు చేసి ఎప్పటి వ్యర్ధాలు అప్పుడే తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు వ్యర్థాల సేకరణకు క్లాప్ వాహనాలు పారిశుధ్య కార్మికులు వస్తున్నారా అని స్థానికులను ఆరా తీశారు. ప్రతిరోజు ఉదయం 5:30 నుండి పారిశుద్ధ్య కార్మికులు విధులలో ఉండాలని, నిత్యం వారి హాజరు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, ఏ ఎం ఓ హెచ్ బి ప్రసాద్ రావు. సానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయా పోస్టుల కొరకు దరఖాస్తులు ఆహ్వానం

## ఐ సి డి సి పి ఓ సుగుణ

**అనంతగిరి ఏప్రిల్ 02 నేటి మనదేశమ్ :** మండలంలో ఇటీవల 24 మినీ అంగన్వాడీ కార్యకర్తలకు మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా ప్రమోషన్ పొందిన అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టుల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సుగుణ తెలియజేశారు. మండలంలో గల సంకుపర్తి ,వై కంభవలస, సరసు పొదరు , తేనెపుట్టు ,సార గుడ, బొండ్యగూడ, తోక వలస ,దాసరి తోట ,నడిమివలస ,పైడిపర్తి ,సీత పాడు, తట్టవలస ,పెద్దబయలు ,బల్లుగూడ, దిగువ మల్లెలు ,పొడెల్లి ,తట్టపూడి ,బొర్రపాలెం, బెంబి, చిన్న బూరుగు , భీంపోలు,మండపర్తి, చటకంబ ,పెదకోనెల అంగన్వాడి కేంద్రాల్లో ఆయా పోస్టుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపిఓ సుగుణ తెలియజేశారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 15 తేదీ వరకు నేరుగా అనంతగిరి ఐసిడిస్ కార్యాలయానికి దరఖాస్తులు అందజేయాలన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు స్థానిక నివాసం కలిగి ఆ గ్రామంలో కోడలి అయి ఉండాలన్నారు. కనీస వయస్సు 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాల లోపు కలిగిన అభ్యర్థులు అర్హులని ఆమె తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలో ఆమె కోరారు.

# రక్షణ శాఖ మంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## ఏర్పాట్లపై సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



**విశాఖపట్నం, ఏప్రిల్ 02 (నేటి మనదేశమ్) :** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్నం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు కచ్చితంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం తన ఛాంబర్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా పర్యటన సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వ యంతో పని చేయాలన్నారు. ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, ట్రాఫిక్ నియం త్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రోటోకాల్ నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర మంత్రి పర్యటనలో భాగంగా నావల్ డాక్ యార్డ్‌లో ఐఎన్ఎస్ "తరగిరి" నౌక కమిషనింగ్ కార్యక్రమం, నావల్ సదుపాయాల పరిశీలన, నావల్ సైన్స్ అండ్ టెక్నాలజికల్ లాబొరేటరీ సందర్శన వంటి కార్యక్రమాలు ఉన్నం దున సంబంధిత విభాగాలు పూర్తి సన్న ద్ధతతో ఉండాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, రవాణా, మున్సిపల్, వైద్యారోగ్య, ఫుడ్ సేఫ్టీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతిగా ప్రకటించడంతో

# తెలుగుదేశం పార్టీ నాయకుల సంబరాలు







**శృంగవరపుకోట, ఏప్రిల్ 02 నేటిమనదేశమ్ ప్రతినిధి :-** అవశేష ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిగా లోక్సభ రాజ్యసభలో ఏకగ్రీవ తీర్మానం పొందడంతో శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుల్లో సంబరాలు మొదలయ్యాయ శృంగవరపుకోట మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి బాణాసంచా కాల్చి సంబరాలు జరపగా కొత్తవలస మండలంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు శృంగవరపుకోట మండల కేంద్రంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 నుండి 2024 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంత రైతులను మోసగించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల మంది ప్రజలను మోసగించి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడిందని నేడు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో స్వర్ణాంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా అమరావతికి లోక్సభ రాజ్యసభలో తీర్మానం లభించడంతో ఇకపై ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా అమరావతి ఉండడం ఉందని తెలిపారు కోటి మీ ప్రభుత్వం రానున్న రోజులలో ఇక అమరావతి రాజధాని ప్రాంతాన్ని సర్వే గంగా అభివృద్ధి చేసి పెట్టుబడు ఆకర్షించేందుకు దోహద పడు తుందని ఇక ఆంధ్రప్రదేశ్ అభి వృద్ధిని ఎవరు ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పి రత్నాజీ కొత్తవలస మాజీ మండల పార్టీ అధ్యక్షులు గోర పల్లి రాము మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగు దేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు, అభి మానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# గత వైసీపీ ప్రభుత్వపు తప్పుడు విధానాలకు చెక్

- ఇది అమరావతి రైతుల చారిత్రాత్మక విజయం
- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**అనంతగిరి, ఏప్రిల్ 02 నేటి మనదేశమ్, అల్లూరి సీతారామరాజు జిల్లా :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా ఉన్న కిడారి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అమరావతి రాజధాని అంశంపై ఘాటుగా స్పందించారు. అమరావతి కోసం రైతులు సాగించిన దీర్ఘకాల పోరాటం చివరికి ఫలించి చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని ఆయన తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు, రాజధాని విషయంలో చేసిన గందరగోళం ప్రజల జీవితాలను ఇబ్బందులకు గురిచేసిందని తీవ్రంగా విమర్శించారు. రాయలసీమ సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలు అమరావతినే ఏకైక రాజధానిగా కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, పరిపాలన సౌలభ్యం కోసం ఒకే రాజధాని అవసరమని, ఆ దిశగా అమరావతి మాత్రమే సరైన ఎంపిక అని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పట్టుదల వల్లే అమరావతికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని తెలిపారు. పార్లమెంట్‌లో అమరావతికి వచ్చిన మద్దతు రైతుల పోరాటానికి దక్కిన గౌరవమని అన్నారు.అయితే, గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అమరావతి రైతుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కిడారి శ్రావణ్ కుమార్ మండిపడ్డారు. రాజధాని అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించి రాష్ట్ర అభివృద్ధిని దెబ్బతీశారని ఆరోపించారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com